నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
10 జులై
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్

- కౌలు పేరుతో భూములను కాజేసే ప్రయత్నం
- కోర్టు తీర్పులను బేఖాతరు చేస్తున్న వైనం
- మందీమార్బలంతో విలువైన భూముల్లో తిష్టవేసేందుకు అక్రమయత్నం
- కోట్ల రూపాయల భూములను కొట్టేసే కుట్రలు
- గుంటూరు రూరల్ మండలం బుడంపాడులో వెలుగుచూసిన ఉదంతం
- గుంటూరు రూరల్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేసిన భూ యజమాని
- విచారణ చేపట్టి కేసులు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు

# కౌలు పేరుతో కబ్జా..!

గుంటూరు రూరల్ మండలంలోని బుడంపాడు గ్రామంలో కొందరు కౌలు పేరుతో భూములు కాజేసే ప్రయత్నం చేస్తున్నారు. కౌలు దారుడు మరణించాక వారి వారసులకు కౌలు హక్కులు వర్తించవని కోర్టు తీర్పు చెప్పింది. కౌలు హక్కులు లేకపోయినా, కోర్టులు కౌలుపై వ్యతిరేకంగా తీర్పులు చెప్పినా కూడా తామే హక్కుదారులమని కొందరు ప్రచారం చేస్తున్నారు. మందీమార్బలంతో, నేర చరిత్ర కలిగిన వ్యక్తులతో కలసి భూ యజమానిని భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే భూములు కాజేసేందుకు యత్నిస్తున్నారు. గుంటూరులో నివాసం వుండే ఓ కుటుంబానికి బుడంపాడు గ్రామంలో వ్యవసాయ భూమి వుంది. ఈ భూమి పై కన్నేసిన కొందరు కౌలు రైతులమంటూ భూమిని కొట్టేసేందుకు చూస్తున్నారు. భూ యజమాని పాతించిన సర్వే రాళ్ళను సైతం పెకిలించి వేశారు. తనకు జరుగుతున్న అన్యాయాన్ని ఆ భూ యజమాని నల్లపాడు పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన నల్లపాడు పోలీసులు విచారణ చేపట్టారు.

.. 3లో..



## వినియోగదారుడికి రోజుకి 20 టన్నుల ఇసుక సరఫరా



- గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి
- టన్నుకు.రూ.250 లోడింగ్ చార్జిగా చెల్లించాలి
- తుళ్లూరు మండలంలో ఇసుక రీచ్ లను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక రోజుకు ఒక వినియో గదారునికి 20 టన్నుల ఉచిత ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, ఇందుకు గాను ఒక టన్నుకు రూ.250/-లు లోడింగ్ ఖర్చులు జమ చేయవలసి వుంటుందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం తుళ్ళూరు మండలంలోని లింగాయపాలెం, తాళ్లాయపాలెం వద్ద వున్న ఇసుక స్టాక్ పాయింట్లను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ ఎస్పీ తుషార్ డూడీ తో కలసి

మిగతా 3లో..

## మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టుకు ఖరీఫ్‌కు సాగునీరు

- జిల్లా కలెక్టర్ డా. జి.సృజన
- యుద్ధప్రాతిపదికన తీసుకోనున్న చర్యలను వివరించిన ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు

**వత్సవాయి, జులై 9, మేజర్ న్యూస్:** తాత్కాలిక పునరుద్ధరణ పనులతో మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు ఖరీఫ్-2024కు సాగునీరుకు ఇబ్బంది లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా. జి.సృజన ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, జగ్గంపేట శాసనసభ్యులు

మిగతా 3లో..



## హాస్టల్ లో చదివే ప్రతి విద్యార్థి మన బిడ్డే వారిని కంటికి రెప్పలా చూసుకోవాలి

- చంద్రబాబు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అందరం కలిసి పనిచేద్దాం
- బీసీ సంక్షేమ శాఖ, సాధికారత అధికారులతో సమీక్ష
- సమావేశంలో జిల్లాల బిసి సంక్షేమ శాఖ అధికారులకు బీసీ సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత సూచన



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** మన మీద నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో వదులుతున్నారని వారిని తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని బిసి సంక్షేమ శాఖ హాస్టల్ అధికారులకు బీసీ సంక్షేమ శాఖ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత

మిగతా 3లో..

## విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను స్టేట్ అబ్జర్వర్ డాక్టర్ సుహాసిని మంగళవారం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులు అందరూ యూనిఫామ్ తో స్కూల్ కి హాజరవటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు .పాఠశాలలోనే 463 మంది విద్యార్థ నులకు సకాలంలో దుస్తులు పంపిణీ చేసినందుకు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవిని అభినందించారు. అదేవిధంగా పాఠశాలలో ఇంగ్లీషు తెలుగు మీడియం లకు సంబంధించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ బోధనలో డౌట్స్ తలెత్తితే తెలుగులో తర్జుమా చేసుకొని చదువుకునే అవకాశం ఉందని విద్యార్థుల నోట వెంట రావడంతో సుహాసిని ఆనందం వ్యక్తం చేశారు. ఇంగ్లీషు తెలుగు మీడియం విద్యార్థ న్యులకు ఇంగ్లీషులో బోధించేందుకు బాలికల పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండడంతో ఆ సమస్య తలెత్తలేదంటూ విద్యార్థులు వివరించారు. ఏది ఏమైనా పాఠశాలలోని విద్యార్థులందరికీ నూటికి నూరు శాతం దుస్తులను పంపిణీ చేసినందుకు సుహాసిని ఆనందాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా దేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకృతి సంపదను కాపాడాలి



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్:** ప్రకృతిలోని నదులు, అడవులను కలుషితం కాకుండా కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని ఆధ్యాత్మికవేత్త మల్లాది కైలాసనాథ్ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళ్యాణవేదికపై మంగళవారం మల్లాది కైలాసనాథ్‌చే శ్రీమద్భాగవతంలోని దశమస్కంధం శ్రీకృష్ణలీలలు పై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మల్లాది కైలాసనాథ్ ప్రవచిస్తూ యమునా నదిని విషపూరితము గావించిన కాళీయుడిని శిక్షించి, నదిని ప్రజోపయోగముగా మార్చినవారు శ్రీకృష్ణుడన్నారు. కాళీయుడు అంటే సర్పము రూపములో ఉన్న రాక్షసుడు మాత్రమే కాదన్నారు. ప్రకృతి సంపదను అనేక రకములుగా కలుషితము, విషమయము గావిస్తున్న వారందరూ కాళీయులేనన్నారు. ఇలా ప్రకృతి సంపదను పాడు చేస్తున్నవారు పరమాత్మ చేతిలో శిక్షింపబడతారని శ్రీకృష్ణలీలలు ఘట్టం ద్వారా మనకు తెలుస్తుందనన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారం సక్రమంగా అందించాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం సక్రమంగా అందించటంతో పాటు వారి ఆరోగ్యంను ఆషా, ఎఎన్ఎం, మహిళా పోలీస్ లను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల గ్రోత్ లెవల్స్, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిస్థితి, పౌష్టిక ఆహారం, బాలా అమృతం, వాటి సరఫరా ,అమలు చేస్తున్న కార్యక్రమాలు, మౌలిక సౌకర్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు, బాధితులకు పరిహారం, మిషన్ వాత్సల్య కార్యకలాపాలు, పునరావాస కేంద్రాలు తదితర అంశాలపై జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ఎత్తుకు తగిన బరువు,నిర్దేశించిన ఎదుగుదల లేని చిన్నారులపై అంగన్ వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని ప్రతి రోజు వారు పౌష్టికారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పై వైద్యారోగ్యశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ మెరుగైన వైద్యసలహాలు, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి యం ఉమాదేవి, నోడల్ అధికారి శ్రీవాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ విజయ కుమార్, సీడీపీఓలు పాల్గొన్నారు.

# నూతన ఒరవడి సృష్టిస్తున్న నారా లోకేష్ ప్రజాదర్బార్

- **సమస్యలను విన్నవించేందుకు 14వ రోజు భారీగా తరలివచ్చిన ప్రజలు**
- **నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ.. అంటూ మంత్రి ఆత్మీయ పలకరింపు**
- **విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి**





**మంగళగిరి మేజర్ న్యూస్:** ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" నూతన ఒరవడితో ముందుకు సాగుతోంది. సమస్యలు విన్నవించేందుకు వచ్చిన ప్రజలను నమస్కారం తాతయ్య, నమస్కారం అమ్మ, నమస్కారం చెల్లీ అంటూ ఆత్మీయంగా పలకరిస్తున్న యువనేత.. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు. గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఆదేశాలు జారీ చేశారు. 14వ రోజు ప్రజాదర్బార్ కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలి**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కొంతమంది ఆయాలు, పారిశుద్ధ్య కార్మికులను గత ప్రభుత్వం అర్ధాంతరంగా తొలగించిందని, ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన ఏపీజీసీఏఎస్ యూనియన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 9 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నామని, పాఠశాలల విలీనం వల్ల పని ఒత్తిడి పెరిగిందని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కనీసం వేతనం అమలుచేయడంతో పాటు అకారణంగా విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆయాలు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను విన్న మంత్రి లోకేష్... పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

**తాగునీటి సమస్యను పరిష్కరించాలి**

పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం మెల్లంపూడికి చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని మంగళగిరి హుడా కాలనీకి చెందిన షేక్ మౌలాలి కోరారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న తాడేపల్లి కిస్నా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీతం బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేసీ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తమ ప్రాంతంలో తాగునీటి సరఫరాతో పాటు వీధి లైట్లు ఏర్పాటుచేయాలని ఆత్మకూరులోని సీతారామ అపార్ట్ మెంట్ వాసులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి, తక్షణమే వైస్ ఛాన్స్ లర్ ను నియమించాలని విశాఖకు చెందిన ఏపీ బీసీ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తిరుపతి జిల్లా నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న తనను గత ప్రభుత్వం అకారణంగా తొలగించిందని, తిరిగి ఉద్యోగం కల్పించాలని ఎన్. మహేశ్వరి కోరారు. శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనకు మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డీసీ ఉన్నూరు సాహెబ్ కోరారు. గుంతకల్లు నియోజకవర్గం కసాపురం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ కు మరమ్మతులు చేయించి 8 గ్రామాల ప్రజలకు తాగునీటి వసతి కల్పించాలని వై.జీవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మూడేళ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న దివ్యాంగ ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని విజయవాడకు చెందిన ఏపీజీఎస్ డబ్ల్యూఎస్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న వారికి పరీక్ష నిర్వహించాలని, అర్హత పత్రాలు మంజూరు చేయాలని, ఆర్ఎంపీ బోర్డు ఏర్పాటుచేయాలని నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

# జగన్నాథ రథయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ..



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** మంగళగిరి ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈనెల 11 వ తేదిన మంగళగిరి పట్టణంలో జగన్నాథ రథయాత్ర నిర్వహించటం జరుగుతుందని మంగళగిరి ఇస్కాన్ ప్రతినిధి సువర్ణ శ్రీనివాస దాసు తెలిపారు. మంగళగిరి బైపాస్ రోడ్డు బాపూజీ విద్యాలయం ప్రాంగణంలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణ శ్రీనివాస దాసు మాట్లాడుతూ దేశవాప్యంగానే కాక ప్రపంచ వ్యాప్తంగా మూడు వేల జగన్నాథ రథయాత్రలు నిర్వహించటం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఈనెల 11వ తేది గురువారం మధ్యాహ్నం 2 గంటలకు మంగళగిరి బస్టాండ్ సెంటర్ నుండి జగన్నాథ రథయాత్ర ప్రారంభమౌతుందన్నారు. రాష్ట్ర ఐటీ, హ్యూమన్ రిసోర్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని శ్రీనివాస దాసు తెలిపారు. బాపూజీ విద్యాలయ ఆకాడమీ చైర్మన్ యార్రాకుల తులసీరామ్ యాదవ్ మాట్లాడుతూ మంగళగిరి పట్టణంలో తొలిసారిగా జరిగే జగన్నాథుని రథయాత్ర ను ఆధ్యాత్మికత వర్ధిలే విధంగా అంగరంగ వైభవంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, పాల్గోంటారని తెలిపారు. ఈ నెల 11వ తేదిన జరిగే జగన్నాథ రథయాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రథయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో మంగళగిరి పిరిమిడ్ ధ్యాన మండలి అధ్యక్షులు ఆకురాతి శంకరరావు, బలరామ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెబాట రాజా తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలి



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** భారత రక్షణ దళాలలోని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగించుకొంటూ, దేశ సేవలో విద్యార్థులు భాగస్వాములవ్వాలని ఇండియన్ నావెల్ అకాడమీ ( కేరళ ) సబ్- లెఫ్టనెంట్. సాయి రామ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన " స్టార్ టప్ అండ్ కెరీర్ ఆపర్చ్యునిటీస్ ఇన్ ఆర్మ్డ్ ఫోర్సెస్" సెమినార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధిని కళాశాల ఎన్ సి సి బాలుర మరియు బాలికల విభాగ విద్యార్థులు కవాతు నిర్వహించి గౌరవ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సబ్- లెఫ్టనెంట్ సాయి రామ్ మాట్లాడుతూ భారత రక్షణ దళాల్లో బి టెక్ విధ్యార్థులకు గల ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ వాటిని అందిపుచ్చుకోవడానికి గల మార్గాలను ఆయన వివరించారు. విద్యార్థులు తమ నైపుణ్య ప్రతిభను దేశ రక్షణకు ఉపయోగించి, ప్రపంచ దేశాలకు భారత దేశ సైనిక బలాన్ని చాటి చెప్పే విధంగా విద్యార్థులు ఆలోచనలు చేయాలని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇండియన్ నావెల్ అకాడమీ ( కేరళ )సబ్- లెఫ్టనెంట్ గా ఉన్నత పదవిలో దేశ రక్షణ వ్యవస్థలో సేవలందిస్తున్న సాయి రామ్ తమ కళాశాల పూర్వవిద్యార్థి కావడం, కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావడం తమ కెంతో ఆనందంగా ఉందని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ ,ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ అతిధిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డా: వి. తారాచంద్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌలు పేరుతో.. కబ్జా.. !

**నేటిదినపత్రిక సూర్య బ్యూరో గుంటూరు:** గుంటూరు రూరల్ మండలం బుడంపాడు గ్రామంలో కొందరు కౌలు రైతులం అంటూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే భూములను కొట్టేసేందుకు కుట్రలు చేస్తున్నారు. అదేంటని ప్రశ్నించిన భూ యజమానులపై తిరగబడుతున్నారు. మందీమార్బలంతో భూ యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. భయంతో భూ యజమానులు పోలీసు స్టేషన్లకు పరుగులు పెడుతున్నారు. గుంటూరులో నివాసం వుండే ఓ కుటుంబానికి బుడంపాడు గ్రామంలో వ్యవసాయ భూమి వుంది. ఈ భూమిపై కన్నేసిన కబ్జాదారులు భూ యజమానిని తన పొలంలోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా సర్వే హద్దు రాళ్ళను, భూ యజమాని పెట్టిన బోర్డును తొలగించి భూమి తమదంటూ ప్రచారం చేస్తూ కబ్జా చేసేందుకు తిష్టవేశారు. భూ యజమానికి బుడంపాడు గ్రామంలో కొందరు అండగా నిలుస్తున్నారనే దుగ్ధతో వారిపై భూ కబ్జా దారులు తప్పుడు కేసులు నమోదు చేసే పనిలో వున్నారని తెలిసింది. బుడంపాడులో స్థానికంగా వుండే నేర చరిత్ర కలిగిన ఓ వ్యక్తి , మరో గ్రామ పెద్దమనిషితో కుమ్మక్కైన భూ కబ్జాదారులు ఓ ప్రజాప్రతినిధి ద్వారా పోలీసుల పై తీవ్ర వత్తిడి తెస్తున్నారని సమాచారం.

**భూ కబ్జా జరిగింది ఇలా..** గుంటూరులో నివాసముండే ఓ కుటుంబానికి బుడంపాడు గ్రామంలో తమ పూర్వీకుల నుండి అనువంశికంగా సంక్రమించిన భూమి వుంది. ఈ భూమిని గతంలో ఓ వ్యక్తి కౌలు చేస్తుండేవాడు. కొంత కాలానికి సదరు కౌలు దారుడు మరణించాడు. కౌలు దారుడు మరణించాక వారసులకు కౌలు హక్కులు వర్తించవని కోర్టు తీర్పు చెప్పింది. ఈ క్రమంలో భూ యజమాని మండల సర్వేయర్ చేత భూమిని సర్వే చేయించి హద్దు రాళ్ళు, యజమాని పేరుతో వున్న బోర్డును పాతించారు. అయితే ఈ హద్దు రాళ్లను బుడంపాడు గ్రామానికి చెందిన పెద్దినేని వెంకట రామయ్య తదితరులు కలసి పీకివేశారనే ఆరోపణలున్నాయి. విషయం తెలుసుకున్న భూ యజమాని తిరిగి హద్దు రాళ్లు, బోర్డును పాతించేందుకు యత్నిస్తుండగా సదరు వ్యక్తులు అడ్డుకున్నారు. తాము కౌలు రైతులమని, ఈ భూమిపై తమకు పూర్తి హక్కులు వున్నాయంటూ భూ యజమానిని పొలంలోకి రాకుండా భీష్మించారు. ఈ విషయమై భూ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టిన పోలీసులు సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.

**యజమానికి అనుకూలంగా కోర్టు తీర్పు..**

పెద్దినేని వెంకటరామయ్య అనే వ్యక్తి తాను బుడంపాడు గ్రామంలోని భూమిని కౌలు చేస్తున్నానని.. కౌలుకు సంబంధించిన నగదును కోర్టులో డిపాజిట్ చేసేందుకు అనుమతి కోరుతూ వ్యాజ్యం దాఖలు చేశాడు. అయితే సదరు కౌలు దారుని వ్యాజ్యాన్ని కోర్టు కొట్టివేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

**అడకత్తెరలో పోలీసులు..!** భూ యజమాని తనకు జరుగుతున్న అన్యాయాన్ని లిఖిత పూర్వకంగా నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన నల్లపాడు పోలీసులు విచారణ చేపట్టి కేసులు నమోదు చేశారు. కాగా పోలీసులు నమోదు చేసిన కేసుల్లోని నిందితులు ఓ ప్రజా ప్రతినిధి పేరు చెప్పుకుని తిరిగే రియల్ ఎస్టేట్ దళారులకు సన్నిహితులు కావడంతో కథ మరో మలుపు తిరిగింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగకుండా అడ్డుకున్న పోలీసులపై తప్పుడు ప్రచారానికి తెర తీశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సజావుగా సాగుతున్న విచారణకు వక్రభాష్యం ఇస్తూ.. పోలీసులు సివిల్ పంచాయతీలో తలదూర్చారని సదరు రియల్ ఎస్టేట్ దళారులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే నల్లపాడు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వ్యక్తిగత సెలవుపై వుండగా.. పై అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోడంతోనే ఎస్ హెచ్ ఓ సెలవు పెట్టారనే ప్రచారం జోరుగా జరుగుతోంది.

# వినియోగదారుడికి రోజుకి 20 టన్నుల ఇసుక సరఫరా

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించారు. మొదటిగా లింగాయపాలెం వద్ద వున్న ఇసుక స్టాక్ పాయింట్ ను పరిశీలించి స్టాక్ పాయింట్ వద్ద సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. డిజిటల్ పేమెంట్ కు సంబంధించి క్యూ ఆర్ కోడ్ ద్వారా నిర్వహించాల్సి వున్నందున నెట్ కనెక్షన్ సమస్య ఏమైనా వుందా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక కోసం వస్తున్న అందరూ కూడా క్యూ ఆర్ కోడ్ ద్వారానే చెల్లింపులు చేస్తున్నారని, ఇందుకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేవని సిబ్బంది జిల్లా కలెక్టర్ కు తెలిపారు. వాహనాల్లో ఇసుకను నాలుగు ప్రొక్లైన్ ల ద్వారా లోడింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. వాహనాల రద్దీని నియంత్రణ చేసి ఎలాంటి సమస్య లేకుండా ఇసుక లోడింగ్ అయ్యేటట్లు పోలీసులు పర్యవేక్షించాలని కోరారు. స్టాక్ పాయింట్ వద్ద ఇసుక సరఫరా పనులను పర్యవేక్షిస్తున్న సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మీడియా వారితో మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం సోమవారం నుండి ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో ఐదు ఇసుక స్టాక్ పాయింట్లు అయిన కొల్లిపర, మున్నంగి, గుండిమెడ, తుళ్ళూరు మండలంలోని లింగాయపాలెం, తాళ్లాయపాలెం లలో అందుబాటులో వున్నాయన్నారు. జిల్లా స్థాయి శాండ్ కమిటీ నిర్ణయం మేరకు ఒక టన్ను ఇసుక రూ. 250/-లు చార్జీలు నిర్ణయించడం జరిగిందన్నారు. మండల స్థాయి కమిటీ ద్వారా రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘ సభ్యులను టీము గా ఏర్పాటు చేసి ఇసుక సరఫరా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇసుక స్టాక్ యార్డ్ లో ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డిజిటల్ చెల్లింపులతో టన్ను ఇసుకను రూ. 250/- లు చెల్లించాల్సి వుంటుందన్నారు. నూతన మార్గదర్శకాల ప్రకారం ఒక్కొక్కరికి ఒక రోజుకు 20 టన్నుల ఇసుకను సరఫరా చేయాల్సి వుందని తెలిపారు. లింగాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ట్రాక్టర్లు, లారీల డ్రైవర్లతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ ఇసుక యార్డు వద్ద నాలుగు ప్రొక్లైన్ ద్వారా లోడింగ్ చేయడం జరుగుతున్నదని, గంటకు పది నుండి 15 వాహనాలకు ఇసుక లోడింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. స్టాక్ పాయింట్ లో ఏదైనా సమస్య వున్న ఎడలా టోల్ ఫ్రీ నెంబర్ 0863 – 2234301 మరియు మెయిల్ ఐడి: dismc2024@gmail.com కు ఫిర్యాదు చేసినట్లైతే తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల సహకారంతో స్టాక్ పాయింట్ వద్ద వాహనాల ట్రాఫిక్ సమస్యలేకుండా చూస్తున్నామన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఇంకనూ 8.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో వుందని తెలిపారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించే క్రమంలో ఇసుకను మ్యాన్ వల్ గా లోడింగ్ చేస్తే బాగుంటుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ ఇటీవల జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశంలో లోడింగ్ కు టన్నుకు రూ. 250/-లు నిర్ణయించడం జరిగిందని తెలుపుతూ మ్యాన్ వల్ గా ఇసుక లోడింగ్ కు అయ్యే ఖర్చును దృష్టిలో పెట్టుకొని ఒకటి లేదా రెండు వారాల తరువాత కమిటీ ద్వారా నిర్ణయం తీసుకునేందుకు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం తాళ్లాయపాలెం ఇసుక స్టాక్ పాయింట్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తో కలసి పరిశీలించారు. స్టాక్ పాయింట్ వద్ద సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపరచి వాహనాల రాకపోకలకు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆర్ డి ఓ పి. శ్రీఖర్ గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ చంద్ర శేఖర్, తుళ్ళూరు మండల తహశీల్దార్ సుధీర్, యంపీడీఓ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టుకు ఖరీఫ్‌కు సాగునీరు

(మొదటిపేజీ తరువాయి)

శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).. వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామ సమీపంలోని మున్నేరు ప్రాజెక్టును సందర్శించారు. అదే విధంగా 2023, జులై వరదలకు మున్నేరు పాత ఆనకట్ట వద్ద గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. తొలుత ఇరిగేషన్ ఎస్ఈ టీజేహెచ్ ప్రసాద్‌బాబు, ఈఈ పి.గంగయ్యలు నీటి విడుదలకు ఎదురవుతున్న సమస్యలను, వాటి పరిష్కారానికి అందుబాటులో ఉన్న మార్గాలను కలెక్టర్‌కు వివరించారు. తెలంగాణలోని పెదమండవ గ్రామం వైపున్న గండిని పూడ్చే పనులపై ఆ ప్రాంత రైతులు గతంలో వరదల సమయంలో పంట నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం అందించాలని, భవిష్యత్తులో తమ పంటలు ముంపునకు గురికాకుండా శాశ్వత పనులు చేపట్టాలంటూ చేస్తున్న డిమాండ్లను కూడా తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ఇప్పటికే 36 ఎకరాలకు సంబంధించి రూ. 55 లక్షల మేర పరిహారం అందించామని.. లబ్ధి జరక్కుండా మిగిలిపోయిన రైతులను రీసర్వే ద్వారా గుర్తించి పరిహారం అందించేందుకు ప్రస్తుతం చర్యలు తీసుకున్నందున వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల పరిధిలోని ఆయకట్టుకు ఖరీఫ్‌లో సాగునీటికి ఇబ్బంది లేకుండా నీటి విడుదలకు సహకరించాలని తెలంగాణ ప్రాంత అధికారులు, రైతులను కలెక్టర్ కోరారు. అదేవిధంగా గండిని పూడ్చేందుకు సమయం పడుతుందని.. ఈలోగా నదిలోనే క్రాస్‌బండ్స్ వేసి వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల రైతులకు ఖరీఫ్‌కు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఇక్కడి అధికారులకు ఆదేశించారు. తెలంగాణవైపున్న రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని చిత్తశుద్ధితో పరిష్కరించ నున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ కొత్త మున్నేరు ప్రాజెక్టు కార్యకలా పాల ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు ఎదురవుతున్న సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లానని.. ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారని తెలిపారు.

## ఎర్రబాలెంలో 15 లక్షలు విలువైన బంగారం వెండి చోరీ

**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి పట్టణం, రూరల్ ప్రాంతాలలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబే లెత్తిపోతున్నారు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామం శ్రీనగర్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగతనం జరిగింది. 20 తులాల బంగారం 800 గ్రాముల వెండి 40,000 నగదు గుర్తుతెలియని అగంతకులు దోచుకుని పోయారు. ఇంటి యజమాని లంకే సురేష్ మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

**రంగంలోకి క్లూస్ టీం..** బాధితుని ఫిర్యాదుతో మంగళగిరి రూరల్ పోలీసులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు ఫింగర్ ప్రింట్ నమూనాలను సేకరించారు. క్లూస్ టీం రంగ ప్రవేశం చేశారు. అక్కడ ఆధారాలను సేకరించారు. చోరీకి గురి అయిన నగలు వెండి విలువ సుమారు 15 లక్షల రూపాయిలు ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగళగిరి ప్రాంతంలో వరుస దొంగతనాలతో.. దొంగలు బాబోయ్ దొంగలు అంటూ భయం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలు జరగకుండా కాపాడాలని కోరుతున్నారు. కాగా గతంలో ఏర్పాటు చేసిన సిసి ఫుటేజ్ వ్యవస్థ సరిగ్గా పని చేయకపోవడం వలన నిందితులను గుర్తించడం కష్టతరమవుతుందని భావిస్తున్నారు.

# హాస్టల్ లో చదివే ప్రతి విద్యార్థి మన బిడ్డే వారిని కంటికి రెప్పాలా చూసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ, సాధికారత అధికారులతో మంత్రి సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ శాఖ హాస్టల్స్ పై విద్యార్థుల తల్లిదండ్రులు చాలా నమ్మకం పెట్టుకున్నారు. అధికారులు బాగా పనిచేస్తున్నారు. అందుకే ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ కు బాగా డిమాండ్ పెరిగింది. అయితే కొన్ని చోట్ల హాస్టళ్ల నిర్వహణపై వస్తున్న పిర్యాదులను సరి చేసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల బారీన పడకుండా రెగ్యూలర్ గా మెడికల్ క్యాంప్ లు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం కోసం ట్యూటర్లను నియమించకోవడంతో పాటు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని సూచించారు. హాస్టల్ సంక్షేమ అధికారి కచ్చితంగా హెడ్ క్వార్టర్ లోనే నివాసం ఉంటూ హాస్టల్ ను పర్యవేక్షించాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. జిల్లా డిప్యూటి డైరెక్టర్ ఆకాస్మిక తనఖీలు చేపట్టాలని, ప్రతి నెల తప్పకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గత ఏడాది డిసెంబర్ నుంచి కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు పెండింగ్ లో ఉన్న విషయం అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రితో మాట్లాడి గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన ప్రతి బిల్లును వీలైనంత త్వరగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా అధికారులు కలెక్టర్లతో సమన్వయంగా ఉంటూ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా హాస్టల్స్ లో సౌకర్యాలను మెరుగుపర్చాలని అధికారులకు సూచించారు., సమీక్ష సమావేశంలో పాల్గొన్నబిసి వెల్ఫేర్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అనంత్ రామ్, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ కృష్ణమోహన్, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్ రాజు. 26 జిల్లాల బిసి సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

సూర్య విలేకరులు కావలెను..

**ఉత్సాహవంతులైన యువతకు "నేటిదినపత్రిక సూర్య" ఆహ్వానం పలుకుతుంది. సమాజంలో పాతుకుపోయిన అవినీతిపై సాగుతున్న అక్షర సమరంలో భాగస్వాములు కండి. స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.**

కావాల్సిన సెంటర్లు..

**మాచెర్ల నియోజక వర్గం:** మాచర్ల RC ఇంఛార్జి,వెల్దుర్తి,దుర్గి, విజయపురిసౌత్.
**గురజాల నియోజకవర్గం:** పిడుగురాళ్ల RC, గురజాల, దాచేపల్లి, మాచవరం
**వినుకొండ నియోజక వర్గం:** వినుకొండ టౌన్, ఈపూరు, బొల్లాపల్లి.
**సత్తెనపల్లి నియోజకవర్గం:** సత్తెనపల్లిటౌన్, రాజుపాలెం, నేకరికల్లు, ముప్పాళ్ళ.
**పెదకూరపాడు నియోజక వర్గం:** పెదకూరపాడు, అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట.
**నరసరావుపేట నియోజకవర్గం:** నరసరావుపేట RC, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్,రొంపిచర్ల.

**ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి.. 9394423456**

## ప్రముఖ చిత్రకారుడికి గౌరవ డాక్టరేట్




**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండకు చెందిన ప్రముఖ జాతీయ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్‌కి లోగోస్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ద్వారా గౌరవ డాక్టరేట్ పొందారు. వజ్రగిరి నలభై సంవత్సరాల చిత్రకళా ఆధ్యాత్మిక, సేవా రంగాలలో సాధించిన 52అవార్డులు రివార్డులు ఎన్నో చిత్రాలు రికార్డులు సర్టిఫికెట్స్‌ను థీసిస్‌గా సమర్పించి లోగోస్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ద్వారా గౌరవ డాక్టరేట్ పొందారు,యూనివర్సిటీ కి చెందిన బిషప్ మోసెస్ గత ఆదివారం ఉదయం వినుకొండ విచ్చేసి జెస్టిస్ అవార్డులు, చిత్రాలు తదితర విశేషాలు పరిశీలించి ఎఫ్రాయిము చర్చిలో ఏర్పాటు చేసిన సభలో గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఈ విషయమై పలువురు పట్టణ రాజకీయ ప్రముఖులు, కవులు, కళాకారులు, పాస్టర్‌లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు జెస్టిస్‌ను అభినందించారు.

## విత్తన, ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మాచవరం గ్రామంలో ఉన్న విత్తన, ఎరువుల పురుగుమందుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా శ్రీ రామ ప్రసన్నాంజనేయ సీడ్స్ లోని స్టాక్ రిజిస్టర్ లో విత్తనాలు నమోదు అమ్మకాలు సరిగా నమోదు చేయకుండా విక్రయాలు జరుగుపుతున్నందున 167450 రూపాయల విలువైన విత్తనాలను అమ్ముదల నిలిపివేయడం జరిగింది. శ్రీ సప్తగిరి ట్రేడర్స్ పురుగుమందుల దుకాణం నందు జి –2, జి –3 ధ్రువీకరణ పత్రాలు లేనందున 91300 విలువైన బయో ఉత్పత్తుల యొక్క అమ్మకంను నిలుపుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ నుంచి వచ్చిన ఏ డి ఏ బి.వెంకటేశ్వరరావు విశాఖపట్నం నుంచి వచ్చిన ఎస్సై రవికుమార్ లైజనింగ్ అధికారి ఈ ప్రవీణ్ పిడుగురాళ్ల సహాయ వ్యవసాయ సంచాలకులు బి. శ్రీకృష్ణదేవరాయలు మండల వ్యవసాయ అధికారిని కే రమమ్మ వ్యవసాయ శాఖ సిబ్బంది ఎం నరసయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాణ్యమైన పురుగుమందులు, విత్తనాలు, ఏరువులు రైతులకు అందించాలని ఈ ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగు తుందని,టీమ్ తెలియజేశారు.

## అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది : జీవి



**ఈపూరు, మేజర్ న్యూస్ :** అభివృద్దే ద్వేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.మండలంలోని వనికుంట గ్రామంలో మంగళవారం పొలాలకు వెళ్ళు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్లు,పారిశుధ్య అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో చేయనున్నట్లు తెలియజేశారు. గత ప్రభుత్వం గ్రామాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిందని, అందువల్లనే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమలశెట్టి బాలయ్య,మండల నాయకులు అయినాల కోటేశ్వరరావు, బచ్చనబోయిన సుబ్బయ్య, గోనుగుంట్ల శ్రీనివాసరావు, మండలంలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచిత ఇసుక పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే జీవి







**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నలభైమూడో జీవోతో ఉచిత ఇసుక పాలసీ తీసుకువచ్చి నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తేవటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.ఉచిత ఇసుక పంపిణీలో భాగంగా పట్టణంలోని మార్కాపురం రోడ్డులోని భ్రమరా టౌన్షిప్ వద్ద నిలువ ఉంచిన ఇసుకను మంగళవారం ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుతో కలిసి పేదలకు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉచిత ఇసుక విధానం తీసుకురావటం పట్ల చంద్రబాబు నాయుడుకి

- ఉచిత ఇసుక పాలసీ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తెచ్చిన చంద్రబాబు
- ఇసుక మాఫియాతో వేలకోట్లు దోచుకున్న జగన్ రెడ్డి

ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత ప్రభుత్వంలో జగన్ రెడ్డి ఇసుకను సామాన్య ప్రజలకు అందనివ్వకుండా నూతన పాలసీతో ఇసుక దోపిడీ చేసి వేల కోట్లు దోచుకున్నాడని విమర్శించారు. ఉచిత ఇసుక విధానంతో భవన నిర్మాణ రంగంపై ఆధారపడి ఉన్న నలభై లక్షల కుటుంబాలకు న్యాయం జరిగిందన్నారు.టిడిపి హయాంలో ఉచిత ఇసుకను అందజేసిన చంద్రబాబు నాయుడు పై జగన్మోహన్ రెడ్డి కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. సహజ వనరుల్లో ఒకటైన ఇసుకను ఇష్టానుసారంగా దోచుకున్న జగన్ రెడ్డికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారని అన్నారు.ఉచిత ఇసుక పంపిణీలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదని,ప్రభుత్వం ఇస్తున్న ఫ్రీ ఇసుకను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాదినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు, కానాల వెంకటేశ్వర్ రెడ్డి, మక్కెన రమేష్, కర్నాటి వెంకటరెడ్డి, కర్లకుంట వెంకట నరసయ్య, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ హాస్టల్ పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పట్టణంలోని బీసీ గురుకుల హాస్టల్ లోని సదుపాయాల గురించి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు పరిశీలించారు. సమస్యలపై సిబ్బందిని నిలదీసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పలు సమస్యలు విన్నవించగా నటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ నిచ్చారు. నరసరావుపేట పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌ను ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.హాస్టల్ లోని ప్రతి గదిని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు చెప్పాలని, వాటికి పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. ఆహారం నాణ్యత సరిగా లేకపోవడం, డైనింగ్ హాల్లో సదుపాయాల లేమీ పై సిబ్బందిని నిలదేశారు.డైనింగ్ హాల్లో టేబుల్స్,కుర్చీలు, వసతి గదుల్లో ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశించారు.







# చంద్రబాబు, పవన్, చిత్రపటాలకు పాలాభిషేకం

**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీ పట్ల భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఏనుగుపాలెం రోడ్డులో మంగళవారం సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్యఅతిదులుగా హాజరై పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక దోపిడీ పాలన పోయిందని,ఉచిత ఇసుక అందజేసిన ప్రజా పాలన వచ్చిందన్నారు.ఉచిత

### ఉచిత ఇసుక పాలసీ పట్ల భవన నిర్మాణ కార్మికుల హర్షం

ఇసుక పాలసీ విధానంతో నిర్మాణ రంగానికి పూర్వ వైభవం వచ్చి కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో పేదలు ఇల్లు కట్టుకునేందుకు ముందుకు వచ్చారని, గృహ నిర్మాణానికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేశారని,కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టించి కార్మికుల ప్రయోజనాలకు తూట్లు పొడిచారన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమానికి నాడు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో అదనపు ప్రయోజనాలు కల్పిస్తే, వైసీపీ పాలనలో జగన్ రెడ్డి అమలు చేయకుండా కార్మికులను రోడ్డున పడేసారన్నారు. ఉచిత ఇసుక విధానంతో నలభై లక్షల కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపారని అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక పాలసీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆయుబ్ ఖాన్,పివి సురేష్ బాబు, కార్మిక సంఘం నాయకులు సంద్రపాటి సైదా, టిడిపి జనసేన బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే ఇసుకపాలసీ

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పేద ప్రజల ప్రగతే ధ్యేయంగా అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధించి నూతన ఇసుక పాలసీ విధానాన్ని రూపొందించడం జరిగిందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జె బి ఆర్ విలేకరులతో మాట్లాడారు. ఇసుక పాలసీ పై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు,ఎన్జిటి నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణకు దెబ్బ తినకుండా ఇసుకను అందిస్తామన్నారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలు నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. నాణ్యమైన ఇసుకను ప్రజలకు అందించాలన్నదే తెలుగుదేశం విధానమని అందుకు అనుగుణంగా ఇసుక పాలసీ రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కొత్త పాలసీ విధానం ద్వారా మోటార్ ఫీల్డ్ యజమానులకు కూడా లాభం చేకూరేటట్లు ఉందని గత వైసిపి ప్రభుత్వ విధానాల వల్ల లారీ ఓనర్లు గుమాస్తాలుగా పనిచేసే పరిస్థితి నెలకొన్నదని కానీ ఇప్పుడు ఈ కొత్త పాలసీతో లారీ ఓనర్లకు మేలు జరిగే విధంగా ఉందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని ఒక్క ఇసుక లోనే రూ.50 వేల కోట్లు కొల్లగొట్టారని అన్నారు. నిరుపేదలు ఇల్లు నిర్మించుకోవాలంటే 5 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని అందులో మూడు లక్షల రూపాయలు ఇసుకకే ఖర్చు చేయాల్సిన దుస్థితి గత ప్రభుత్వ హయాంలో నెలకొందని అన్నారు. గృహ నిర్మాణ సంస్థకు ఇసుక సరఫరా పేరుతో 9 లక్షల టన్నుల ఇసుకను జగన్ అనుచరులు మింగేసారని అన్నారు.వైసీపీ నేతలు మింగిన ఇసుకతో రాష్ట్రంలో 10 లక్షలకు పైగా ఇల్లులు కట్టించవచ్చు అంటే వారు ఏ స్థాయిలో ఇసుకను మింగేశారో అర్థం చేసుకోవచ్చన్నారు. చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెల రోజుల్లోనే జీవో నెంబర్ 43 ద్వారా ఇసుక పాలసీని ప్రకటించడం జరిగిందని అన్నారు.

## మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# గర్భిణులకు పౌష్టికాహారం అందజేత



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పేద గర్భిణీ స్త్రీలకు గర్భిణీ సమయంలో పౌష్టికాహారం అందించడం ద్వారా పుష్టిగా ఆరోగ్యవంతంగా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని మాగులూరి భాను ప్రకాష్ మంగళవారం అన్నారు. భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాల నుండి మాగులూరి ఫౌండేషన్ ద్వారా పలు నియోజకవర్గాల్లోని మండలాల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు నిమిత్తం హాజరయ్య గర్భిణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తేదీ పౌష్టికాహారం అన్నం, రాగి జావా, గుడ్డు, పులిహార, ఆకుకూరలు, కూరలు, పండ్లు, సాంబారు, చెట్నీ, పెరుగు, వాటర్ తదితర ఆహార పదార్థాలను గర్భిణీలకు ఉచితంగా అందిస్తున్నారు. మంగళవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం పెదకూరపాడు, 75 తాళ్లూరు, గ్రామాలలో సత్తనపల్లి మండలం ఫణిదం, ప్రభుత్వ ఆసుపత్రిలో పేద గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందించారు. ఈ కార్యక్రమాలలో పెదకూరపాడు డాక్టర్లు చైతన్య , తాళ్లూరు డాక్టర్ ఆదిత్య, సిబ్బంది అప్పారావు ఫణిదం వైద్య సిబ్బంది నిర్వాహకులు కుంచనపల్లి కిరణ్, కొండవీటి ప్రసాద్, సినిమా హాల్ జానీ, మీరావలి, గర్భిణీ స్త్రీలు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాష్యం జగదీష్ పుట్టినరోజు వేడుకలు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సోదరులు పల్నాడు జిల్లా నాయకులు భాష్యం జగదీష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఆయన అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పెదకూరపాడు నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గెలుపునకు కష్టపడి 50 రోజులు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి జనసేన బిజెపి నాయకులను కార్యకర్తలను అందరిని కలుపుకొని పోతూ పార్టీ విజయానికి జగదీష్ కృషి చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు మాట్లాడుతూ జగదీష్ అన్న మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆయన, ఆయన కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ తనపై ఎంతో అభిమానంతో తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## 75 త్యాళ్లూరు హైస్కూల్లో ఎన్‌సీసీ సెలక్షన్స్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఎన్.సి.సి జె.డొబ్ల్యు అండ్ జేడీ ఎంపికలు మంగళవారం పాఠశాల ఆవరణలో గుంటూరు 25(ఎ) బి.ఎన్ ఎన్.సి.సి యూనిట్ వారు చేపట్టారు. దీనిలో 60 మంది విద్యార్థులు పాల్గొనగా 31 మంది ఎంపికైనట్లు స్కూల్ ఎన్.సి.సి ఆఫీసర్ షేక్ నాగులు మీరా తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో హవల్దార్లు బి.శ్రీనివాసులు, బి.హెచ్ చిరంజీవి, నాయక్ సుబేదార్ జితేందర్ సింగ్‌లు పాల్గొన్నారు. దేశంలోని యువతను క్రమశిక్షణ, దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి చేయడంలో ఎన్.సి.సి. ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఇది పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పీసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు వీరికి సహకారం అందించారు.

## 17న అఖండ జ్యోతి ప్రజ్వలన



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని విటమరాజు పల్లె వద్ద గల శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తారీకు తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గురించి మంగళవారం హిమాలయ గురువుజీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వినుకొండ హరిహర పర్వతము పైన వెలసియున్న శ్రీ గంగా పార్వతి మాతా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద తిరునాళ్ల రోజు జరగబోయే ఏర్పాట్ల గురించి చర్చించారు. తొలి ఏకాదశి రోజు ఉదయం ఆరు గంటల నుండి అఖండ జ్యోతి వద్ద మహా రుద్రాభిషేక ములు, తొమ్మిది గంటల ముప్పై నిమిషాలకు మహా రుద్ర హోమం, ఒంటి గంట ముప్పై నిమిషాలకు మహా పూర్ణాహుతి, సాయంత్రం నాలుగు గంటల ముప్పై నిమిషాల నుండి ఐదు గంటల ముప్పై నిమిషాల వరకు ప్రవచనం సాయంత్రం ఐదు గంటల ముప్పై నిమిషాల నుండి,ఆరు గంటల 30 నిమిషాల వరకు వేద ఘోష విశేషమైన హారతులు ఉంటాయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఇతర అధికారులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యులు కనిగంట్ల రామకోటేశ్వరరావు,పెండ్యాల పుల్లారావు, పెండ్యాల సురేష్, సుధాకర్, పికాసి, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు

## చిరు వ్యాపారుల కోసం స్థలాన్ని కేటాయించాలి : బూదాల



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్నంలోని చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకోవడానికి కొంత స్థలాన్ని కేటాయించాలని వినుకొండ మునిసిపల్ డీఈవో వెంకయ్యకి, మున్సిపల్ ఆర్ ఐ కి సిపిఐ పార్టీ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అనగారిన వర్గాలు వారు తాతలు,ముత్తాతలు కాలం నుండి గుండ్లకమ్మ చెరువులో చేపలు పట్టుకొని పట్నంలో చేపలు అమ్ముకుంటూ వారి కుటుంబాన్ని పోషించుకుంటూ ఉండేవారని అన్నారు.అదే పద్ధతిలో ఈరోజు మరి కొంతమంది గుండ్లకమ్మ వాగులో చేపలు పట్టుకొనివచ్చి అమ్ముకుంటున్నారు.అలా అమ్ముకుంటున్న వారిని బడా వ్యాపారస్తులు అటకాయించి మీరు వినుకొండలో చేపలు అమ్మడానికి వీల్లేదని,అలా అమ్మితేతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని భయ పెట్టడం జరిగిందన్నారు.బడా వ్యాపారస్తులు వీరిని ఆటంకపరుస్తూ పలు రకాలుగా వీరిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని అన్నారు.వీరు చేపలు పట్టుకొని అమ్మటం తప్ప మరొక పని వీరికి తెలియదు కాబట్టి,ప్రభుత్వం వీరికి రక్షణ కల్పించి పట్నంలో కొంత స్థలాన్ని వీరు వ్యాపారం చేసుకోవడానికి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, మల్లికార్జున, ఆంజనేయులు, అంకాలు, రత్తమ్మ, సుబ్బులు, రామయ్య, ఏడుకొండలు, గాలయ్య, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే చారిటీ ముఖ్య ఉద్దేశం : పివిఆర్






**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బొల్లాపల్లిలో ఎస్వీఆర్ చారిటీ మొబైల్ క్యాంటీన్ ద్వారా మొదలుపెట్టిన అన్నదాన కార్యక్రమం మంగళవారం నాటికి 141వ రోజుకి చేరింది. నిర్విరామంగా ఈ చారిటీ నిరుపేదలకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు పేద పిల్లలకు పెన్ను, పుస్తకాలు ఇచ్చి బడిబాట పట్టిస్తూ, పెద్దలు పనికి పిల్లలు బడి బడికి అంటూ సమాజంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు స్థాపించిన ఛారిటీ ద్వారా తన సొంత మండలము అయిన బొల్లాపల్లిలో గత ఏడాది నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వాటిలో భాగంగా మండల కార్యాలయం వద్ద ప్రారంభించినా నిత్య అన్నదాన కార్యక్రమం నేటికీ 141వ రోజుకి చేరింది. ఈసందర్భంగా చారిటీ వ్యవస్థాపకులు పోక వెంకట్రావు మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, పార్టీలకతీతంగా పేదవాడి ఆకలి తీర్చడం కోసం నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి నా మిత్రులు, శ్రేయోభి .లాషులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు అన్నాడు. ఇదేవిధంగా ఇకముందు ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా జరుగుతూనే ఉంటుం దన్నారు.అలాగే కులమత ప్రాంత పార్టీలకతీతంగా పేదవాడి ఆకలి తీర్చడం కోసం నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి నా మిత్రులు స్నేహితులు శ్రేయోభి లాషులు అందిస్తున్న సహకారానికి వెంకట్రావు ధన్యవాదాలు తెలియ జేశారు. ఇది కాక అదనంగా పేద విద్యార్థు లకు ఆర్థిక చేయూతనిచ్చి విద్యాదానం, రక్తదానం కార్య క్రమాలు నిర్విఘ్నంగా నడుస్తాయని వెంకట్రావు తెలిపారు.

# ఉపాధి పథకం పనుల కూలీ బకాయిలను వెంటనే ఇవ్వాలి



క్రోసూరు, మేజర్ న్యూస్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీ బకాయిలను వెంటనే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి రవిబాబు అన్నారు. వీలయినంత త్వరగా ఉపాధి హామీ వేతన బకాయిలను ఇవ్వాలని క్రోసూరు మండల అభివృద్ధి అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతన బకాయిలు వారం నుండి నాలుగు వారాల వరకు వేతనాలు రావాల్సి ఉందని తెలిపారు. నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలు లేకపోవడం వల్ల ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏపూరి వెంకటేశ్వర్లు, తాతయ్య,తిమ్మిశెట్టి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాతత్పరతకు మారుపేరు సామిత్ చౌదరి



పెదకూరపాడు, మేజర్ న్యూస్ : పెదకూరపాడు మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు సామిత్ చౌదరి పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా సేవా తత్పరతలో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన పెదకూరపాడు మండల పరిసర గ్రామాలలో అనేకమంది పేదలకు ఆర్థిక చేయూత అందించారు. పేద విద్యార్థులకు, ఫీజులు విషయాల్లోనూ, వెనుకబడిన ఆపదలోనున్న గ్రామీణ పేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. అనేకమందికి సొంత నిధులతో విద్య, వైద్య, రంగాల్లో ఆర్థిక చేయూత అందించారు. భగవంతుని దయతో ఆయన రాజకీయంగా ఎదగాలని ఇంకా అనేకమంది పేద వారికి, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సేవలను పలువురు కొనియాడారు.

## రెంటచింతల ఎస్‌బిఐ మేనేజర్‌గా ఆంజనేయులు నాయక్



రెంటచింతల, మేజర్ న్యూస్ : రెంటచింతల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బ్రాంచ్ మేనేజర్‌గా ఆంజనేయులు నాయక్ ఈయన గతంలో దాచేపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు నాయక్ నేడు ప్రమోషన్ మీద రెంటచింతల స్టేట్ బ్యాంక్ మేనేజర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతుకి సబ్సిడీ లోన్లు అలాగే బ్యాంక్ కస్టమర్ లందరికీ అలా అవసరమైన కస్టమర్ లందరికీ అన్ని రకాల లోన్లు ఏర్పాటు చేస్తానన్నారు, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## స్టడీ సర్కిల్స్ ద్వారా డిఎస్సీకి ఉచిత శిక్షణ ఇవ్వాలి



సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల నిరుద్యోగ యువతీ, యువకులకు హాస్టల్ తో కూడిన ఉచిత శిక్షణ కల్పించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయ్ కుమార్, న్యాయవాది, డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మెగా డీఎస్సీ నిర్వహిస్తుండటంతో దళిత, గిరిజన, మైనార్టీ తదితర వర్గాలకు చెందిన వారు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా పోటీ పరీక్షలకు సన్నద్ధం కాలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పోటీ పరీక్షలకు ఇదేవిధంగా వసతితో కూడిన శిక్షణ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు కూడా ప్రతి జిల్లాలో అంబేద్కర్, జ్యోతి బా పూలే శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించాలని ఆయన కోరారు. ప్రతీ సంవత్సరం శిక్షణ క్యాలెండర్ ఇవ్వటంతో పాటు నిరుద్యోగులలో నాణ్యత ప్రమాణాలు పెరిగేలా ఉత్తమ ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. ప్రతి జిల్లాలో స్టడీ సర్కిల్స్‌కి శాశ్వత భవనాలతో పాటు, హాస్టల్స్, లైబ్రరీ ఏర్పాటు చెయ్యాలని చెప్పారు. ఆయా విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు, మంత్రులు, అధికారులు స్పందించి వెంటనే ఏర్పాటు అయ్యేలా చూడాలని ఆయన అభ్యర్థించారు.

# అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి

**ఏపీజిఈఏ జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా డిమాండ్**






గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
గుంటూరు నగరం పాలెం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ నుండి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఐక్యవేదిక సభ్యులు సోమవారం భారీ ఎత్తున ర్యాలీగా నిర్వహించారు. ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా కేసులు పెట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ ర్యాలీ గుంటూరు కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంది. జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాకి ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పంపించాలని కోరారు. తద్వారా ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్య నారాయణ పై పెట్టిన కేసులను ఉపసం హరించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ బాషా ,కార్యదర్శి శివారెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, సహ అధ్యక్షులు హుస్సేన్ ఖాన్, మహేష్ బాబు, మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి సుమిత్రా దేవి, సహ అధ్యక్షురాలు హేమలత, నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్యదర్శి సాంబశివరెడ్డి, పెదరత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి ఆశ సజని, జిల్లా పెన్షనర్ల విభాగం అధ్యక్షులు కేశవరెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మత్తయ్య, ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్ జిల్లా అధ్యక్షులు టీవీఎస్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డిని కలిసిన గోపిరెడ్డి



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
గెలుపు ఓటములు సహజం అని ధైర్యంగా ముందుకు వెళ్ళండి అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపినట్లు మాజీ శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పట్టణంలో తెలిపారు. నియోజక వర్గంలో కార్యకర్తలకు అండగా ఉండాలని, నమ్ముకున్న మన పార్టీ కార్యకర్తలు తోడుగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిత్యం అందుబాటులో ఉండి ప్రజలు సమస్యలపై పోరాటాలు చేయండనీ, పార్టీకి కార్యకర్తలకు నేను ఎప్పుడు అండగా ఉంటాను అని జగన్ తెలిపినట్లు గోపిరెడ్డి అన్నారు.

## దయేరియాతో మృతి చెందిన సభ్యుడికి ప్రజా సంఘాల నివాళి



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్ కాలనీకి చెందిన వాచ్మెన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు తిరుమల కొండ ఆంజనేయులు డయేరియా లక్షణాలతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఎంతో కాలంగా పిడుగురాళ్ల సున్నపు బట్టీలలో వాచ్మెన్ కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించి ఆఖరి వరకు బాధ్యతగా యూనియన్ లో కమిటీ సభ్యునిగా పనిచేసిన కార్మిక వర్గ నాయకుడు కొండ ఆంజనేయులు గత 3 రోజులుగా వాంతులు విరోచనాలతో అనారోగ్యానికి గురై సకాలంలో సరైన వైద్యం అందక మృతి చెందడం పై ఎం సిపిఐ జిల్లా అధ్యక్షులు ఒర్సు కృష్ణ , పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి జె కృష్ణా నాయక్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మృతదేహాన్ని సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు ఆయన భౌతికాయానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్, మారుతి నగర్ లో అనేకమంది డయేరియా వ్యాధితో తీవ్రంగా వాంతులు, విరోచనాలతో అనారోగ్యానికి గురై స్థానిక హెల్త్ సెంటర్ వెళ్ళగా అక్కడ సరైన వసతులు వైద్యం అందకపోవడంతో నరసరావుపేట ప్రభుత్వ హాస్పిటల్, గుంటూరు జనరల్ హాస్పటల్ కు అనేకమంది వెళుతున్నారు. ఈ లోపుగా తీవ్ర బలహీనతకు గురైన రోగులు ఇప్పటికే నలుగురు మరణించగా మరి కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నది మంచినీళ్ల ట్యాంక్ పరిశుభ్ర పరచకపోవడం వలన వ్యాధులు వస్తున్నాయని, సైడ్ డ్రైనేజీలు పెద్ద ఎత్తున నీళ్లు నిల్వ ఉండటం వలన వ్యాధులు సంభవిస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనుక ఈ విషయమై వైద్యాధికారులు త్వరగా స్పందించి డయేరియా ప్రబలకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని లెనిన్ నగర్ కాలనీలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడుతున్న రోగులకు ఇక్కడే మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని, అనుభవజ్ఞులైన వైద్యులను అందుబాటులో ఉంచి రోగులకు చికిత్స అందించాలని సకాలంలో సరైన వైద్యం అందక మృతిచెందిన కార్మిక వర్గ నాయకులు తిరుమల కొండ ఆంజనేయులు కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ట్రేడ్ యూనియన్ నాయకులు వీర్లంకయ్య, కోటేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతలపాటి వారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ

పెదకూరపాడు, మేజర్ న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని అమరావతి మండలం అత్తలూరు గ్రామపంచాయతీ పరిధిలోగల నూతలపాటి వారిపాలెంలో బుధవారం ఉదయం 10 గంటలకు నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు విగ్రహ ఆవిష్కరణను స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతులు మీదుగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలియజేశారు.ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యే ఈకార్యక్రమానికి నియోజకవర్గ, అమరావతి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## మోటారు వాహన చట్టంపై అవగాహన సదస్సు

పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ గుంటూరు ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బుధవారం ఉదయం అవగాహన సదస్సు జరగనున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సదస్సుకు స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, కక్షిదారులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. మురళి గంగాధరరావు తెలిపారు.

## ఉచిత ఇసుక నిర్ణయం ప్రజా రంజక పాలనకు నిదర్శనం



సత్తెనపల్లి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత ఇసుక పంపిణీ నిర్ణయం తీసుకోవటం ప్రజా రంజక పాలనకు నిదర్శనమని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. గత ప్రభుత్వం ప్రకృతి సిద్ధంగా లభించే ఇసుకను పూర్తి వ్యాపారం చేయట తో నిర్మాణ రంగం కుదేల్యయిందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు మరియు అనుబంధ కార్మికులు పనులు లేక అల్లాడిపోయారు. పస్తులు కూడా గడిపారని పేర్కొన్నారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోవటం వలన అటు నిర్మాణ రంగము అభివృద్ధి చెందటమే కాక దానిపై ఆధార పడిన కార్మికులకు నిరంతరం పనులు ఉండే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొన్న ఉచిత ఇసుక పంపిణీ నిర్ణయం పట్ల దివ్వెల దన్యవాదాలు తెలిపారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

## పిడుగురాళ్ల బ్రేక్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాంబాబు

**సత్తెనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :** మోటారు ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని పిడుగురాళ్ల బ్రేక్ ఇన్ స్పెక్టర్ సిహెచ్ రాంబాబు అన్నారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం యొక్క ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశానుసారం సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార అధికార సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు సూచనల మేరకు మండలంలోని ధూళిపాళ్ల గ్రామంలో మోటారు వాహనాల చట్టం గురించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రేక్ ఇనస్పెక్టర్ సిహెచ్ రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్బంగా బ్రేక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మోటారు వాహన దారులు రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించా



లని, ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, లేకపోతే ప్రమాదాల బారిన పడటమే కాక ఒక్కోసారి ప్రాణాలు కూడ పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో తలకు ఎక్కువగా గాయం కావడం వల్ల చనిపోతున్నారని అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించకపోవడం అది చట్టపరంగా నేరం అని తెలిపారు. అంతే కాకుండా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, అలా ఇస్తే వాహన యజమానులకు, తలిదండ్రులు కూడా శిక్షలు పడే విధంగా నూతన చట్టాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్క వాహన దారులు విధిగా వారి వాహనము నకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా పొందాలి. సకాలంలో వాహనానికిఇన్స్యూరెన్స్ చెల్లించాలని ఇంకా పలు అంశాలపై అవగాహన కల్పించారు. న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు పారా లీగల్ వాల్ అంటే కోటా బాబురావు రోడ్డు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు హెల్మెట్ వల్ల ఉపయోగం మండల న్యాయ సేవ సాధికార సంస్థ వల్ల ప్రజలు కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దివ్వెల శ్రీనివాస రావు, పారా లీగల్ వాలంటీర్ కోట బాబురావు, హెడ్ కానిస్టేబుల్ వీరబాబు,కానిస్టేబుల్ బాజీ, సాంబి రెడ్డి, పెద్దలు బైరపు తిరుపతిరావు, బండారు పల్లి ప్రసాద రావు, బత్తుల వెంకట స్వామి, లింగి శెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాల్‌లో మంగళవారం సాయంత్రం పరిశ్రమల శాఖ, చేనేత మరియు జౌళి శాఖ, కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ , అగ్నిమాపక శాఖ, ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు, ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ మరియు విఐ బోర్డు, ఏపిఐఐసి శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధ్యక్షతన జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతూ శాఖలో వున్న సిబ్బంది వివరాలను, విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట రావు మాట్లాడుతూ జిల్లాలో స్పిన్నింగ్, జిన్నింగ్ మిల్లులు ఎక్కువగా వున్నాయని, జిల్లాలో ఏడు మెగా యూనిట్లు యున్నాయని, మైక్రో స్మాల్ యూనిట్లు 61 వేల వరకు వున్నాయని తెలియజేశారు. మైక్రో ఎంటర్ ప్రేన్యూర్ కు ప్రాజెక్ట్ గైడ్ చేస్తామన్నారు. బ్యాంకర్స్‌తో, లైన్ డిపార్ట్మెంట్స్ తో మాట్లాడి లోన్స్ అప్రూవల్స్ ఇప్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో టుబాకో, కోకా కోలా, జోసిల్, కాంటినెంటల్ కాఫీ పరిశ్రమలు, గుంటూరు ఆటో నగర్, ఇండస్ట్రియల్ ఏస్టేట్స్ వున్నాయన్నారు. ప్రభుత్వం పరిశ్రమలను డెవలప్మెంట్ చేయడానికి, కాంప్లెక్స్‌లు కట్టడానికి ల్యాండ్ అందుబాటులో లేదన్నారు. కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ గాయత్రి దేవి మాట్లాడుతూ జిల్లాలో వివిధ పరిశ్రమలు ఇతర ప్రదేశాలలో పని చేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని బయటకు తీసుకువచ్చి యాజమాన్యంపై కేసులు పెట్టడం జరుగుతుందన్నారు . అలాగే కార్మికులకు ప్రమాదాలు జరిగినపుడు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని లేబర్ సెస్ వసూలు చేసి బోర్డుకు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు అందుతున్నాయని వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. చేనేత మరియు జౌళి శాఖ



అసిస్టెంట్ డైరెక్టర్ వనజ మాట్లాడుతూ జిల్లాలో 72 సొసైటీలు వున్నాయని, ఒక్కొక్క సొసైటి లో వంద మంది రిజిస్టర్ అయి వున్నారని తెలియజేశారు. మంగళగిరి, తెనాలి, ఫిరంగిపురం, చేబ్రోలు తదితర ప్రాంతాలలో సొసైటీలు వున్నాయన్నారు. మంగళగిరి లో పది వేల కార్మికులు చేనేత పరిశ్రమపై ఆధారపడి పనిచేస్తున్నారని తెలిపారు. మంగళగిరి రాజీవ్ గృహకల్ప వద్ద వర్క్ షెడ్స్ నిర్మించడం జరిగిందన్నారు. రత్నాల చెరువులో 400 మంది చేనేత కార్మికులు వున్నారని, వారికి షెడ్స్ నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. ఏపిఐఐసి డి.జెడ్.ఎన్ జీవన్ మాట్లాడుతూ గుంటూరు ఆటో నగర్ లో 1634 యూనిట్లు వున్నాయని, మంగళగిరి ఆటో నగర్ 324 యూనిట్లు వున్నాయని, ఆరు ఐటీ కంపెనీలు వున్నాయన్నారు. పొన్నూరు ఆటో నగర్ ను 20 ఎకరాల స్థలం గుర్తించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ఇండస్ట్రీస్ యం. సుధాకర్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సుభాని, కాలుష్య నియంత్రణ బోర్డు ఈఈ యం. నారాయణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు: సీఎం చంద్రబాబు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. భావితరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. “ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని పిలుపునిచ్చాం. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నాం. విద్యుత్‌తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. విద్యుత్ సంస్కరణల వల్ల నా అధికారం పోయినా దేశం బాగుపడింది. నేను తెచ్చిన సంస్కరణలు వైఎస్ హయాంలో కనిపించాయి. మా హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా చర్యలు తీసుకున్నాం. 2014-19లో సౌరశక్తి, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచాం. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎదిగింది. 2018-19 నాటికి 14,929 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరేలా కృషి చేశాం. మా హయాంలో ట్రాన్స్‌కో, జెన్‌కోకు అవార్డులు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రజలపై రూ.32,166 కోట్ల ఛార్జీల భారం మోపారు. విద్యుత్ రంగంలో రూ.49,596 కోట్లు అప్పులు చేశారు.

**స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం**

ట్రూఅప్, ఇంధన సర్‌ఛార్జి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని రకరకాలుగా గత ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేసింది. గృహ వినియోదారులపై 45శాతం ఛార్జీలు పెంచారు. ఛార్జీల పెంపుతో కోటీ 53 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడ్డారు. 50 యూనిట్లు వాడిన పేదలపై వందశాతం ఛార్జీలు పెంచారు. టారిఫ్ ద్వారా రూ.16,699 కోట్లు, ట్రూ అప్ ద్వారా రూ.5,886 కోట్లు, ఇంధన ఛార్జీలు రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో రూ.5,607 కోట్ల మేర వసూలు చేశారు. రూ.వేల కోట్ల రుణం తీసుకుని విద్యుత్ రంగంపై పెనుభారం వేశారు. ఐదేళ్లలో విద్యుత్ సంస్థల అప్పు 79శాతం మేర పెరిగింది. కొన్ని సార్లు ఉత్పత్తి నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాలు కూడా ప్రజలపై భారం మోపాయి. కోర్టు ఆదేశంతో నిర్వహణ ఛార్జీలు రూ.9 వేల కోట్లు చెల్లించారు. పవన విద్యుత్‌లో చేసుకున్న 21 ఒప్పందాలు రద్దు చేశారు. అసమర్థ పాలనతో విద్యుత్ రంగం 47,741 కోట్లు నష్ట పోయింది. విద్యుత్ రంగంలో ప్రజలకు, ప్రభుత్వానికి దాదాపు రూ.1,29,503 కోట్ల నష్టం జరిగింది. సాధ్యమైనంత త్వరగా విద్యుత్‌రంగాన్ని గాడిలో పెడతాం. భవిష్యత్తులో ఈవీ వాహనాలు మరింత పెరుగుతాయి. ఈవీ వాహనాల డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవాలి. టారిఫ్ నియంత్రణపై దృష్టి సారిస్తాం. విద్యుత్‌రంగాన్ని గాడిలో పెట్టేందుకు కేంద్రం సాయం తీసుకుంటాం.

# పాస్టర్లు ఐక్యతకలిగి ఉండాలి : ఆలేటి జోసెఫ్



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మెస్సీయ నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ సమావేశం మంగళవారం మాచర్ల రూప్ లైన్ కాలనీలో మెస్సియ ప్రార్థన మందిరంలో ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షులు ఆలేటి జోసెఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జోసెఫ్ మాట్లాడుతూ దేవుని సేవకులు ఐక్యత కలిగి ఉండాలని అన్నారు. పట్టణ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రవికుమార్ మాట్లాడుతూ క్రైస్తవులపై దాడులు అధికమవుతున్నాయని దాడులు నిలుపుదల చేసే విధంగా, ప్రపంచ శాంతి కోసం ప్రతి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేయించాలని అన్నారు. పాస్టర్స్ అందరూ పిలుపు కలిగి పరిశుద్ధత, విశ్వాసం కలిగి ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో పలువురు నియోజకవర్గ పాస్టర్స్ పాల్గొన్నారు.

# డయేరియా పై అవగాహన కార్యక్రమం



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండలరాయునిపాలెం గ్రామంలో విద్యార్థులకు డయేరియా పై అవగాహన మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ప్రధానోపాధ్యాయులు కె.వి.కృష్ణారావు, ఉపాధ్యాయులు శ్రీనునాయక్, అశోక్ బాబు, మోహనరావు, గోపికృష్ణ, శ్రీనివాస్ నాయక్, అంగన్వాడీ టీచర్లు సరోజినీ, సుజాత , ఆశా కార్యకర్తలు సుకన్య, రత్న భాస్కరరాణి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించవద్దు

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే - గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో శానిటేషన్ అధికారులు అలసత్వం వహించవద్దని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారులకు తేల్చి చెప్పారు. మంగళవారం గుంటూరు శ్రీనివాసరావు పేట మెయిన్ రోడ్డు (జిటి రోడ్డు)లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో “నగరపాలక సంస్థ శానిటేషన్” , ఎలక్ట్రికల్ మరియు రైతు బజార్ ల అధికారులతో గళ్ళా మాధవి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న తనకు ఉన్న పారిశుధ్య సమస్యలే అధికంగా ఎదురు అవుతున్నాయని” వీటికి సంబందించిన వినతిపత్రాలు, ఫోటోలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారుల ముందు ఉంచి, వీటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చెత్త, మురుగు విషయంలో అప్రమత్తముగా ఉండాలని, మంచి నీటి పైపుల్లో మురుగు నీరు కలిస్తే జరిగే నష్టాలను గత ప్రభుత్వంలో చూసామని అధికారులు మరియు ప్రభుత్వం సమన్వయముతో ముందుకు వెళ్లి ప్రజలకు మెరుగయ్యిన సేవలను అందించాలని గళ్ళా మాధవి కోరారు. ఈ సమీక్షలో ఎమ్.హెచ్.ఓ సానిటరీ సూపర్ వైజర్లు,సానిటరీ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు. విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడుతూ నగరంలో అనేక చోట్ల వీధి దీపాల వెలగక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, కొన్నిచోట్ల వీధి కుక్కలు కూడా దాడులు చేసిన ఘటనలు కూడా ఉన్నాయని కాబట్టి ఎలక్ట్రిసిటీ అధికారులు వీటి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు బజార్ అధికారులతో మాట్లాడుతూ... రైతు బజార్ నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చూడాలని,దళారి వ్యవస్థ ఎక్కడ కూడా ఉండటానికి వీలులేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. ఈ సమావేశంలో ఏది రాజబాబు,ఎస్టేట్ ఆఫీసర్,మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ కేశినేని చిన్ని ను కలిసిన "పెన్ "నేతలు

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : బడే



**విజయవాడ, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ కార్యదర్శి , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) రాష్ట్ర సంఘ అధ్యక్షులు బడే ప్రభాకర్ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను కోరారు. మంగళవారం సాయంత్రం విజయవాడ లోని ఎంపీ కార్యాలయంలో ఆయనను "పెన్ "సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు సభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజాహితం కోరే కేశినేని చిన్ని జర్నలిస్టుల అభ్యున్నతికి కృషి చేయాలని సంఘ నేతలు ఆయనను కోరారు. చిన్ని ను కలిసిన వారిలో సంఘ అడ్వైజర్ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర సంఘ కార్యదర్శి బద్దం సుమలత, ట్రెజరర్ టీవీ రంగారావు , ఎం సూర్యనారాయణ మూర్తి తదితరులు ఉన్నారు.

## సీనియర్ నాయకుడు కుక్కమళ్ల ప్రభుదాసు మృతి.

### ఘనంగా నివాళులర్పించిన సిపిఐ నాయకులు



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామంలోని సిపిఐ సీనియర్ నాయకులు కుక్క మళ్ళ ప్రభుదాసు (65) సంవత్సరములు, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తూ మంగళవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి సిపిఐ నియోజ కవర్గ కార్యదర్శి, సహాయ కార్యదర్శి, చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు బొర్రా మల్లికార్జునరావు, కటారి జేసుదాస్, పొదిలి మరియదాసు తదితరులు ఉన్నారు.

## ఎన్విరాన్మెంట్ సిబ్బంది సమస్యల పరిష్కరించండి



**గుంటూరు, మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్డు సచివాలయ శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు పితాని ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్విరాన్మెంట్ కార్యదర్శుల సమస్యల పరిష్కరించేందుకు సోమవారం గ్రామ వార్డు సచివాలయం శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని వెలగపూడి సచివాలయములో కలిశారు. ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు పడుతున్న ఇబ్బందులను గురించి మంత్రికి వివరించారు. అంతేకాకుండా డిగ్రీలు , పీజీలు చేసిన ఎన్విరాన్మెంట్ కార్యదర్శులను ఏడో తరగతి అర్హత గల మున్సిపల్ శానిటరీ మేస్త్రిలు చేసే విధులను వారికి అప్పగించటం చాలా బాధాకరమని వారు మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు.. వారి విద్యార్హతను బట్టి శానిటరీ మేస్త్రుల విధుల నుండి విముక్తి కలిగించి నిబంధనలకు అనుగుణంగా ఆయా డిపార్ట్మెంటులోని శాఖలకు వారిని బదిలీ చేయాలని వారు కోరారు. వారి డిమాండ్స్ విన్న మంత్రి వీరాంజనేయ స్వామి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ శాఖ మంత్రి హామీ ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్డు సచివాలయ శానిటేషన్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు రాష్ట్ర నాయకులు చింతల రాజ్ కుమార్ కే బుల్లియ్య ,బెజ్జం దుర్గారావు, జి. శ్రీనివాసరావు ,భిక్షాలు ,శాలిని బండారు శ్రీనివాసరావు ,వెంకన్న పాత్రుడు , ఇతర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి మత్తును వదిలించండి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలు అయ్యి అనేక మంది యువత తమ జీవితాన్ని నాశనం చేసుకొని సామాన్య ప్రజల పై దాడులకు పాల్పడుతున్నారని వీరిని కట్టడి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం నల్లచెరువు 19వ డివిజన్ లో ఉదయం 6.00 గంటల నుండి దివజన్ లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భముగా ప్రజల నుండి వినతులు స్వీకరించి, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనేక మంది మహిళలు తమ డివిజన్ లో వీధి దీపాలు, డ్రైన్ల సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవికి దృష్టికి తీసుకొనిరాగా, ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది మహిళలు తమ పిల్లలు గంజాయికి బానిసలు అయ్యారని, శాని టైజర్ వంటి విషపదార్థాలను తీసుకుంటున్నారని వీటిని అరికట్టాలని ఎమ్మెల్యే ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. పోలీసు అధికారులు వెంటనే దీని మీద దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవి కోరారు. అదే మాదిరిగా నల్లచెరువు వాకింగ్ ట్రాక్ లో సాయంత్రం వేళల్లో వాకర్స్ స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా, త్వరంలోనే స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసి, పోకిరిల ఆగడాలను కట్టడి చేస్తానని గళ్ళా మాధవి హామినిచ్చారు. రాళ్లబండి రామరాజు, తెలుకుట్ల హనుమాయమ్మ, రహీం, చంద్రగిరి బాబు,యోగేశ్వరావు, పులి కృష్ణ, బత్తుల రమణమ్మ, పరిమి రమేష్, ఉమర్ వలి, విజయలక్ష్మి, ఆంజనేయులు పాల్గొన్నారు..

## వైసీపీ ప్రభుత్వం సమర్థత వల్లే వలస వెళ్లిన భవన నిర్మాణ కార్మికులు

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే- గళ్ళా మాధవి

### ఇక చంద్రన్న పాలనలో కార్మికులకు సంవత్సరం పాటు ఉపాధి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గత వైసీపీ ప్రభుత్వం అమమర్దత వలన ఆంధ్రప్రదేశ్ లోని భవన నిర్మాణ కార్మికులు పక్కా రాష్ట్రాలకు వలస వెళ్లారని, ఇక ఆ పరిస్థితి ఆంధ్రప్రదేశ్ లోని చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు రాబోదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేసారు.మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో "ఉచిత ఇసుక పాలసీ" అమలు చేసిన నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ.. ఆయన చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులతో పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం జే.కే.సి కాలేజీ రోడ్డులో భవన నిర్మాణ కార్మికుల వద్దకు వెళ్లి స్వీట్లు పంపిణి చేసి గళ్ళా మాధవి తో కార్మికులు తమా సంతోషాన్ని పంచుకున్నారు. ఇక పై తమకు 365 రోజులు పని లభించనున్నదని, భవన నిర్మాణ రంగం ఆర్థికముగా బలోపేతం అవ్వుతున్నదని కార్మికులు తెలిపారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.... చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించినప్పుడు ప్రధమంగా ఆనందించింది భవన నిర్మాణ కార్మికులే, ఎందుకు అంటే జగన్ రెడ్డి ఇసుకను నిలిపివేసి అనేక మంది కార్మికుల మరణాలకు కారణము అయ్యారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కుంచాల బుజ్జి మేస్త్రి, టి. యన్. టి.యుసి సభ్యులు గుంటుపల్లి శేషగిరి రావు,మదమంచి శ్రీనివాస్, ప్రభుదాస్, నిరక్షణ్ రావు, గుంజి శివ, వేముల కొండలు,బత్తుల కొండలు,బాబు మేస్త్రి, వల్లెపు శ్రీనివాస్ , కొమెర శ్రీను, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


## రైతు బజార్లలో తగ్గించిన కందిపప్పు, బియ్యం ధరలు..

**గురువారం నుంచి ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయాలు..**

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్..**



**అమరావతి,మేజర్ న్యూస్:** నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించి గురువారం నుంచి రైతు బజార్లలో విక్రయిస్తారని రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. విజయవాడలోని సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయంలో హెూల్ సేల్ వర్తకులు, మిల్లర్లు, సరఫరాదారులతో మనోహర్ సమావేశమయ్యారు. ధరల స్థిరీకరణ, నియంత్రణ గురించి విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో నిత్యావసర సరకులను ప్రజలకు అందుబాటు ధరల్లో ఉంచడం, వారికి ఉపశమనం కలిగించడం అవసరమని మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్లో కిలో రూ.181 ఉన్న కందిపప్పు రూ.160, బియ్యం రూ.52.40 ఉంటే రూ.48కీ, స్టీమ్డ్ బియ్యం రూ.55.85 ఉంటే రూ.49 చొప్పున విక్రయిస్తారు. రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం తగ్గించిన ధరలకు విక్రయించాలని నిర్ణయించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఉద్యోగుల పాత్ర కీలకం

## రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల భాగస్వామ్యం అవసరం : పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని)



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు ఇచ్చిన తీర్పులో ఉద్యోగుల పాత్ర కీలకమని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన కేశినేని శివనాథ్ చిన్నిని మంగళవారం నగరంలోని గురునానక్ కాలనీలో గల ఆయన కార్యాలయంలో జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఏ. విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఉద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో మానసిక, ఆర్థిక ఇబ్బందులు పడ్డారని, అనేక కేసులు ఎదుర్కొన్నారన్నారు. చిరు ఉద్యోగి నుండి ఉన్నత స్థాయి అధికారి వరకు కనీసం ఒకటో తేదీన జీతాలు పొందలేకపోయారన్నారు. ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగులకు ప్రయోజనాలు సంక్షేమంపై చూపిన ప్రత్యేక శ్రద్ధ గత ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల ప్రవర్తించిన తీరు బేరీజు వేసుకొని ఉద్యోగులు మార్పును కోరుకున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రజలను చైతన్య వంతులను చేసి అభివృద్ధి పథంలో నడిపించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ఉద్యోగులు కీలక పాత్ర వహించారన్నారు. ఉద్యోగులు ప్రజలు పెట్టుకున్న ఆశలకు అనుగుణంగా రాష్టాభివృద్ధికి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం నుండి అవసరమైన నిధులు మంజూరు చేయించి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శ వంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దాలన్న తన ఆలోచనలను ఆచరణలో పెట్టడంలో ఉద్యుగుల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు జేఏసీ చైర్మన్ ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిడమానూరు ప్లై ఓవర్, ఈస్టర్న్ బైపాస్ నిర్మాణాలకు సంబంధించి ఎంతో కృషి చేసారన్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికవ్వటం ముదావహమని, ఆయన ఇప్పటివరకు ప్రజలకు ఎన్నో సేవ కార్యక్రమాలను చేపట్టారని, తిరువూరు ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందించిన సేవలు మరువలేనివన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటారని విద్యాసాగర్ తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం ఏర్పడినాక మాత్రమే ఉద్యోగులు ఉపాధ్యాయులు కమిషనర్లు ఒకటే తారీఖున జీతాలు, పెన్షన్లు పొందగలిగారని తెలిపారు తొలుత పార్లమెంటు సభ్యుడు కేసినేని చిన్నిని ఉద్యోగ సంఘాల నాయకులు దుస్సా లువాతో సత్కరించారు.

పార్లమెంటు సభ్యుడిని కలిసిన వారిలో ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్, కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, మాజీ కార్యదర్శి ఎండి ఇక్బాల్, జిల్లా నాయకులు బి. సతీష్ కుమార్, కె.శివలీల, ఎం. రాజబాబు, నగర శాఖ కార్యవర్గ సభ్యులు సీహెచ్ వి ప్రసాద్, నజిరుద్దీన్, రాజశేఖర్, విజయశ్రీ, ప్రభుత్వ రంగ సంస్థల ఫెడరేషన్ చైర్మన్ ఏ. సాంబశివరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సాయిరాం, శ్రీనివాస్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కి చెందిన ఎం. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకు లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపధ్యంలో మంగళవారం 2వ, 4వ, 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం91 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి జి.లెనిన్ బాబు 20 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15,000 లచొప్పున, మిగిలిన 71మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్ర మాలు నిర్వహించి పట్టుబడిన వారి పై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ పి.హెచ్.డి. రామకృష్ణ తెలిపారు.

# ఇసుక లోడింగ్ ఆలస్యం కాకూడదు



### త్వరితగతిన వినియోగదారులకు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి సృజన

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో/ కంచికచర్ల, మేజర్ న్యూస్ :** ఇసుక లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం లేకుండా త్వరితగతిన వినియోగదారులకు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి సృజన అధికారులను ఆదేశించారు. కంచికచర్ల మండలం కీసర ఇసుక నిల్వ పాయింట్ వద్ద జరుగుతున్న విక్రయాలు, లోడింగ్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ సృజన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఇసుక విధానంలో ప్రస్తుతం నిల్వ ఉన్న ఇసుకను జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ధారించిన నామమాత్ర రుసుమును మాత్రమే వసూలు చేసుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాలో ఎనిమిది ఇసుక నిల్వ డిపోలైన కంచెల, మాగల్లు, కొడవటికల్లు, అల్లూరిపాడు, అనుమంచిపల్లి, పోలంపల్లి, కీసర, మొగులూరు వద్ద నుండి ఇసుక విక్రయాలు జరుగుతున్నాయన్నారు. కీసర స్టాక్ పాయింట్ వద్ద 2 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. అన్ని విక్రయ కేంద్రాల వద్ద వినియోగదారులకు తాగు నీరు, టెంట్ వంటి మౌలిక వసతులను కల్పించాలన్నారు. నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ఇసుక, ధరలను గనుల శాఖ వెబ్ సైట్లో ఉంచడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్ర 6 గంటల వరకు ఇసుక విక్రయాలు జరపాలన్నారు. రోజు వారి ఇసుక విక్రయాలు, నిల్వ వివరాలను రాత్రి 8 గంటల లోపు గనుల శాఖ పోర్టల్లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ధారించిన టన్ను ఇసుక ధరల వివరాలను స్టాక్ యార్డ్/డిపోలలో వద్ద ప్రదర్శించాలన్నారు. ఒక వ్యక్తి రోజుకి 20 టన్నుల ఇసుక మాత్రమే తీసుకువెళ్లేందుకు అనుమతి ఉందన్నారు. నిల్వ కేంద్రాలలో ఇసుక విక్రయ కార్యకలాపాలను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలన్నారు. నిర్మాణ అవసరాలకు మించి ఇసుక నిల్వ చేసిన రీసేల్ చేసిన ఇతర రాష్ట్రాలకు తరలించిన జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఒకే బ్యాంకు అకౌంట్ తో అనుసంధానమై ఉండటం వల్ల లావాదేవీలకు వినియోగించే క్యూ ఆర్ కోడ్ విషయంలో కొంత ఆలస్యమవుతున్నట్లు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా బ్యాంకు అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు ప్రాథమిక దశలో క్షేత్ర స్థాయిలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు త్వరితగతిన లోడింగ్ ప్రక్రియ పూర్తయేలా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ జి. సృజన అన్నారు.




## ఇసుక నిల్వ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కంచికచర్ల జూలై 9 మేజర్ న్యూస్ :** ఇసుక నిల్వ కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సృజన సూచించారు. మండలంలోని కీసర గ్రామానికి సమీపాన ఉన్న ఇసుక నిల్వ కేంద్రాన్ని కలెక్టర్ సృజనా మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక నిల్వ కేంద్రాలు, రిచ్ ల వద్ద ఇసుక పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇసుక డిమాండ్ ఎక్కువ ఉంది కాబట్టి టోకెన్స్ ద్వారా అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా త్వరితగతిన లబ్ధిదారులకు ఇసుక పంపిణీ జరిగేలా ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఓ నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని వీధి పాలు చేస్తోంది

### శిరస్త్రాణం (హెల్మెట్) ఉపయోగించి నిండు ప్రాణాన్ని కాపాడుకోండి

### భవానిపురం సెక్టార్ ట్రాఫిక్ సి ఐ బి వెంకటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ, మేజర్ న్యూస్ :** ఓ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకొంటుంది.ఓ నిర్లక్ష్యం ఓ కుటుంబాన్ని వీధి పాలు చేస్తోందని అందుకే ప్రతి ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని భవానిపురం సెక్టార్ ట్రాఫిక్ సి ఐ బి.వెంకటేశ్వరరావు (బి.వి రావు) పిలుపునిచ్చారు. గొల్లపూడి లోని పోసాని నరసింహారావు చౌదరి జిల్లా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు,హెడ్ మాస్టర్,బోధనా సిబ్బంది, ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐ బివి.రావు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోకుండా ఉండాలంటే అందరూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఓ ప్రమాదం జరిగిన సంఘటనలో పొరపాటు గా ఆ వ్యక్తి మృత్యువాత పడితే అప్పటికి వరకూ ఎంతో ఆనందంగా వున్న ఆ కుటుంబ సభ్యులు మనోవేదన వర్ణాతీతమైనదన్నారు. రోడ్డు ప్రమాదానికి కారణం ఎక్కువ శాతం మానవ తప్పిదాలే నన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎక్కువగా ప్రమాదాలు నివారించొచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధారణ విషయంలో అశ్రద్ధగా ఉండొద్దని సి ఐ బి వి రావు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో భవానీపురం ఏరియా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. వేంకటేశ్వర రావు తో పాటుగా స్కూల్ హెడ్మాస్టర్ ఎల్ నాగలక్ష్మి, కమలేశ్వరరావు ఇతర ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## ఎన్సీసీ నియోజకవర్గ అధ్యక్షులుగా సూరేపల్లి జయరాజు



**నందిగామ, జులై 9, మేజర్ న్యూస్:** పట్టణంలోని డివిఆర్ కాలనీలో గల కృపా ప్రార్థనా మందిరంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొండూరు హనోకు అధ్యక్షతన నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. పట్టణానికి చెందిన సూరేపల్లి జయరాజును నందిగామ నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించడం జరిగినది. నియామక పత్రమును రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జార్జి ముల్లర్, పాల్ శంకర రెడ్డి, హనోకు తదితరులు జయరాజుకు అందజేశారు.



## ఎంపీపీ స్కూల్లో మొక్కలు నాటే మొక్కల పెంపకం

**మొక్కల పెంపకం, ప్రకృతిని ప్రేమించడం పట్ల విద్యార్థులకు అవగాహన**

**ఇబ్రహీంపట్నం, జూలై 9, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మడలం, కాచవరం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా సౌజన్యంతో పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల ఆవరణలో రూ 2 వేలు విలువ గల మొక్కలను పాఠశాల ఆవరణలో పేరెంట్ కమిటీ చైర్మన్ నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ ప్రాథమిక దశ నుండి విద్యార్థులకు మొక్కల పెంపకం పట్ల, ప్రకృతిని ప్రేమించడం పట్ల, విద్యార్థులకు అవగాహన కల్పించాలని, సమస్త మానవాళికి మొక్కల పెంపకం వల్ల కలిగే లాభాలు, అవి పెరిగి చెట్లు రూపంలో, మానవజాతికి కావలసిన ఔషధములు, గాలి తదితర అవసరాలను తీర్చుతాయని తెలిపారు. పాఠశాల తల్లిదండ్రుల చైర్మన్ నూర్జహాన్ బేగం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని, ఆ ప్రభావం పిల్లలపై ప్రభావం చూపుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమల్లేశ్వరి, మూలపాడు కాంప్లెక్స్ సిఆర్పి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ స్వాతి, మహిళా పోలీస్ సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయండి

**ఎమ్మెల్యే వెంకట్రావ్**



**గన్నవరం, జూలై 9, మేజర్ న్యూస్ :** పంచాయతీరాజ్ విభాగంలోని పెండింగ్ పనులపై దృష్టిసారించాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి గన్నవరం నియోజకవర్గ పంచాయతీరాజ్ అధికారులతో అయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ నియిజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు ధ్వంసం అయ్యాయిని వాటికి తక్షణమే మరమ్మత్తులు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు సీసీ రోడ్లగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ సూచించారు. వర్షకాలం ప్రారంభం కావటంతో డ్రైనేజి వ్యవస్థను మెరుగుర్చాలన్నారు. పెండింగ్ పనులపై ఆరా తీశారు. ప్రాధాన్యతా పరంగా పనులు గుర్తించి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. బాపులపాడు మండలం రంగయ్య అప్పారావు పేట గ్రామానికి వెళ్లే రహదారి పునర్నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించాలని అధికారులకు వెంకట్రావ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం డి.ఈ పి. సురేష్, పి. ఐ. యూ డి. ఈ భవాని, ఏ.ఈ లు డి.జయరాజు, సి. హెచ్.దాసు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి

**నందిగామ, జులై 9, మేజర్ న్యూస్:**102,104,108 సేవలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు జీతాలు వెంటనే చెల్లించాలి అని సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 108, 104, 102 సేవలలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సుమారు 4 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అనునిత్యం ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ప్రజల ప్రాణాలను కాపాడటానికి తమ వంతు కృషి చేస్తున్న ఈ కాంట్రాక్టు ఉద్యోగులు 4 నెలలుగా జీతాలు లేక పస్తులతో ఇబ్బందులు పడుతున్నట్టు వెల్లడించారు.ప్రభుత్వం స్పందించి తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేతనాలు విడుదల చేసేదాకా ఉద్యోగులకు అండగా ఉండి ఉద్యమం చేస్తాము అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగులు సమ్మె బాట పట్టకుండా తక్షణమే వేతనాలు విడుదల చేయాలని కోరారు.

# రాజకీయాలు పక్కన పెట్టి సమన్వయంతో పని చేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజవర్గ ప్రధాన కేంద్రమైన అవనిగడ్డ మండలం అభివృద్ధికి రాజకీయాలు పక్కన పెట్టి ప్రజాప్రతినిధులు, సర్పంచులు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ సూచించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తుంగల సుమతి అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మండలి మాట్లాడుతూ నియోజవర్గంలోని అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు. చట్టాలను అధికారులు ఉల్లంఘించవద్దని దాని వల్ల ప్రజలు ఇబ్బందులు పడతారని అన్నారు.చట్టాలను ఉల్లంఘించిన అధికారులపై చర్యలు చేపడితే వారు ఏకంగా ఇంటికే నని బుద్ధప్రసాద్ హెచ్చరించారు. సామాన్య మానవునికి న్యాయం జరగాలన్నదే తన అభిమతం అన్నారు. అధికారులు చట్టాలకు అనుగుణంగా కార్యక్రమాలు, పనులు చేపడితే తాను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డు చెప్పనని సభాముఖంగా చెప్పారు.ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు సరఫరాకు జలజీవన్ మిషన్ కింద చేపట్టిన పనుల్లో అవినీతితో పాటు అధికారుల అలసత్వం ఉన్నదని అందుకే ఆ పనులు మధ్యలోనే ఆగిపోయాయని అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం వ్యవసాయ అధారిత ప్రాంతం కాబట్టి అందుకు తగిన విధంగా రైతులకు మేలు చేసే పనులు వ్యవసాయ శాఖ, జలవనరుల శాఖ, డ్రైనేజీ శాఖల అధికారులు సమస్వయంతో పనిచే యాలని చెప్పారు. ముందుగా గ్రామాల్లోని మంచినీటి చెరువులతో పాటు ఊర చెరువులను నింపుకోవాలని అందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు రాజకీయాలను పక్కన పెట్టి సమన్వంతో పనిచేయాలని బుద్ధ ప్రసాద్ కోరారు.మండల స్థాయి, డివిజన్ స్థాయి అధికారుల తమ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. వేకనూరులో పశువైద్యశాల ద్వారా అందించే సేవలను డాక్టర్ ప్రియాంక వివరించగా పశువైద్యశాలకు నూతన భవనం నిర్మాణం ఎందుకు ముందుకు సాగలేదని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆరా తీశారు. సచివాలయాల నిర్మాణాలు, హెల్త్ సెంటర్లు, ఆర్బీకేల భవనాల నిర్మాణాలు సగంలోనే నిలిపివేయడానికి కారణాలు ఏమిటని ఎఈ వాసుదేవరావును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రశ్నించారు. జగనన్న కాలనీల విషయం పై గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం, విద్యుత్తు శాఖ అధికారులు కొద్దిసేపు తర్జన న పడ్డారు.

**ఎమ్మెల్యే మండలిని సత్కరించిన మండల పరిషత్ అధికారులు**

ఎమ్మెల్యేగా తొలిసారి మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన మండలి బుద్ధప్రసాద్‌ను ఎంపీపీ తుంగల సమతి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకగా, కార్యాలయం పర్యవేక్షకులు అతావుల్లా బుద్ధప్రసాద్ ను దుశ్శాలువాతో సత్కరించారు. ఈసమావేశంలో ఎంపీడీవో మరియాదేవి, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ,వైస్ ఎంపీపీలు పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, పలువురు ఎంపీటీసీ లు,సర్పంచులు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కార్మికుల పక్షపాతి చంద్రన్న

**భవన నిర్మాణ కార్మికులు**





**ఇబ్రహీంపట్నం, జూలై 9, మేజర్ న్యూస్ :** విజయవాడ బెంజ్ సర్కిల్ అడ్డాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులు పాలాభిషేకం చేశారు. టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ ఏపీలో ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టినందుకు చంద్రబాబు నాయుడు కి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగానికి పునఃర్జన్మని ఇచ్చిన మహానుభావుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 5 సంవత్సరాలు గా ఇసుక పాలసీని మార్చి నిర్మాణ రంగాన్ని కుదేలు చేసి తన అనుయాయులకు ఇసుకను కాంట్రాక్టులు ఇచ్చి ఇతర రాష్ట్రాలకు అత్యధిక ధరలకు అమ్ముకొని లబ్ధి పొందిందని సామాన్యులకు ఇసుక అందని ద్రాక్ష పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని తిరోగమనము లో పయనించేలా చేశాడని నవరత్నాల పేరుతో నవ మోసాలకు నాంది పలికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించి వారు రూపాయి కూడా పెట్టుకున్న సంక్షేమ బోర్డు నిధి 1800 కోట్లు పైగా దారి మళ్లించి సంక్షేమ బోర్డును మూసివేసి వారి పొట్ట కొట్టాడని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొస్తానని మాట ఇచ్చి ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోనే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసేందుకు జీవో విడుదల చేసిన దార్శనికుడు అని కొనియాడారు. టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ - 3 ఇంచార్జ రెంటపల్లి శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చినందుకు చంద్రబాబు నాయుడుకి ముందుగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. జగన్ రెడ్డి ఇసుక విధానం మార్చడంతో బిల్డర్లు మన రాష్ట్రంలో నిర్మాణాలను చేయలేక పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారని, కార్మికులకు పనులు లేక 38 మందికి పైగా ఆత్మహత్యలు చేసుకున్నారని, ఉపాధి లేక ఎంతోమంది కార్మికులు పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లారని కార్మికుల కుటుంబాలు అన్నార్తులై రోడ్డున పడ్డాయని కనీసం అన్నా క్యాంటీన్ కూడా లేకుండా మూసివేసి పేదల పొట్ట కొట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని రాక్షస పరిపాలనకు చరమ గీతం పాడారని, ఎన్నికలకు ముందు కార్మికులు చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక జీవో ను నిన్నటి రోజున రిలీజ్ చేసిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ రంగ కార్మికులు ఆనందంతో పండుగ చేసుకుంటున్నారని, ఆంధ్ర రాష్ట్రానికి స్వర్ణ యుగం ప్రారంభమైందని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా కొనియాడారు. చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ టీఎన్టీయుసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు చంద్రబాబునాయుడు ఫోటోకు పాలాభిషేకం చేసి స్వీట్స్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ జోన్ 3 ఇంచార్జ్ రెంటపల్లి శ్యామ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొసరాజు నాగ మల్లేశ్వరరావు, మొకర ఆదిబాబు, రాష్ట్ర కోశాధికారి ఆకుల సూర్య ప్రకాష్, పెనమలూరు నియోజకవర్గం అధ్యక్షులు టంటం సత్యనారాయణ, ఎన్టిఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పళ్లెం సుబ్బారావు, తూర్పు నియోజకవర్గం ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు అనూహ్య స్పందన





## నిరుద్యోగ సమస్యకు శక్తి వంచన లేకుండా కృషి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన నిరుద్యోగ యువతతో అన్నారు. అవనిగడ్డ గాంధీక్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో వెయ్యి మంది నిరుద్యోగ యువత తరలివచ్చారు. మంగళవారం బుద్ధప్రసాద్ సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో ముఖ్య అతిధిగా మండలి బుద్ధప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల్లో వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనుకబడిపోయిందని, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ఇక్కడ ఉద్యోగ అవకాశాలు లేక యువత తెలంగాణా, కర్ణాటక వంటి రాష్ట్రాలకు వెళ్ళాల్సి వస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామం వెళ్ళినా గత 5 సంవత్సరాల్లో ఉన్నత విద్య పూర్తి చేసిన నిరుద్యోగ యువత కనిపిస్తున్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఆలోచన చేస్తున్న సమయంలో అంజనాస్ ఫౌండేషన్ వారు ముందుకు రావడంతో వారితో కలిసి జాబ్ మేళా ఏర్పాటు చేసామన్నారు. యువతి, యువకులు తమకు నచ్చిన కంపెనీలో ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తు పొందాలన్నారు. ఇంకా మరిన్ని కంపెనీలను ఆహ్వానించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్ మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వాహణకు సహకరించిన ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్, యువనాయకులు మండలి వెంకట్రామ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రాంత యువత కోసం మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని, త్వరలోనే నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రం కూడా ఏర్పాటు చేసి, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

**జాబ్ మేళాకు అపూర్వ స్పందన :** గాంధీక్షేత్రంలో నిర్వహించిన జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. అపోలో ఫార్మసీ, టాటా టెక్నాలజీస్, స్కిందర్ ఎలక్ట్రిక్, సుప్రజిత్, మధర్ అండ్ సన్ సుమీ సిస్టం లిమిటెడ్, ఎం ఫెనోలో, రిలయన్స్ డిజిటల్, ఎయిర్‌టెల్ తదితర కంపెనీల తరుపున హెచ్.ఆర్ మేనేజర్‌లు తరలి రాగా నియోజకవర్గం నలుమూలల నుండి 900 మందికి పైగా యువతి యువకులు జాబ్ మేళాకు తరలివచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥ వి శ్రీనివాసరావులు పర్యవేక్షించగా మండలి బుద్ధప్రసాద్‌ను అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ దుసాలువాతో సత్కరించగా పలు కంపెనీల హెచ్.ఆర్ మేనేజర్‌లను మండలి బుద్ధప్రసాద్ సత్కరించారు.





# ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** నిన్నటినుండి రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ అమల్లోకి వచ్చిన సందర్భంగా సామాన్యులకు భారీ ఊరట లభ్నిచ్చిందని భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేసారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధరావు (బుల్లయ్య) అన్నారు. మంగళవారం మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొనకళ్ళ జగన్నాధరావు బుల్లయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కోటిగా అధికారంలోకి వచ్చిన నెలలోపే నెరవేరుస్తున్నారని అన్నారు. ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెం.43 విడుదల చేయడం బడుగు బహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని అన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజ లకు అందుబాటులో ఉంచాలన్నదే కూటమి ప్రభుత్వ ద్యేయమని అన్నారు. ఇసుక మాఫియా తో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కోట్లు కొల్లగొట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇసుక కుంభకోణంలోనే 50 వేల కోట్లకు పైగా దోచుకొన్నారని అన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారు. గత ప్రభుత్వంలో సామాన్యులు ఇల్లు కొట్టుకోవడానికి సుమారు 5 లక్షలు అయితే అందులో దాదాపు 3 లక్షలు ఇసుక కొనడానికే ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోది స్తూ రాష్ట్ర ప్రజల ప్రగతీ ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారన్నారు. దీనిపై నిరంతరం విజిలెన్సు పర్యవేక్షణ ఉంటుందన్నారు. జిల్లాల స్థాయిగా ఇసుక కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డివో, మైనింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షి స్తూ పారదర్శకంగా పేదలకు అందిచడం కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్ర మాల్లో మాజీ మున్సిపల్ చైర్మెన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారా య ణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హాసిమ్ బేగ్, జిల్లా అధికార ప్రతినిధి లంకె శేషగిరి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మాదివాడ నరసింహారావు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్పొరేటర్ దేవరపల్లి అనిత, జిల్లా అధికార ప్రతినిధి తలారి సోమశేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణి కుమార్, పామర్తి నరేష్, దాస్, మాజీ గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ అబ్దుల్ అజీమ్, ముఖ్య నాయకులూ పాల్గొన్నారు.



## పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**ఉచిత ఇసుక విధానం ఓ చారిత్రక అంశం**

**ఉచిత ఇసుక విధానాన్ని హర్షించిన మచిలీపట్నం నియోజకవర్గ కూటమి నేతలు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని మచిలీపట్నం నియోజకవర్గ కూటమి నేతలు అన్నారు. బస్టాండ్ సెంటర్ లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రికొల్లు రవీంద్ర చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ, టీడీపీ సీనియర్ నేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపిచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నగర పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్యదర్శి పిప్పళ్ళ వెంకట కాంతారావు (వెంకన్న), జనసేన నేత మాదివాడ రాము, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## ఘన విజయం సాధించిన మండలికి ఘన సన్మానం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శాసనసభ ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గం నుండి నాల్గోవ సారి అత్యధిక మేజారిటీతో ఘన విజయం సాధించిన మండలి బుద్ధప్రసాద్‌ను వడ్రంగి కార్మికులు ఘనంగా సత్కరించారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, వారి తనయుడు మండలి వెంకట్రామ్‌లను సోమవారం రాత్రి వారి స్వగృహంలో అవనిగడ్డ వడ్రంగి కార్మికులు ఆత్మీయంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డ నియోజకవర్గం నుండి 4వ సారి కూటమి అభ్యర్ధిగా పోటీ చేసి అత్యధిక మేజారిటీతో ఘన విజయం సాధించినందుకు ఘనంగా సత్కరించారు.

## మండలికి ఘన సత్కారం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమ విశ్వ హిందు పరిషత్ ఆద్వర్యంలో శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. దివిసీమ సమగ్ర అభివృద్ధితో పాటు సంస్కృతి సంప్రదాయాలు, తెలుగు భాషాభివృద్ధి ప్రాధాన్యత ఇచ్చే మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డ ఎం.ఎల్.ఎ గా నాల్గోవ సారి ఎన్నిక కావడం శుభపరిణామం అని విశ్వ హిందు పరిషత్ అవనిగడ్డ నియోజకవర్గ ప్రఖండ ఉపాధ్యాక్షులు పోతబోయిన వెంకట సుబ్రహ్మణ్యం (హోటల్ పాములు) అన్నారు. మంగళవారం అవనిగడ్డలోని మండలి కార్యాలయంలో సుబ్రహ్మణ్యం ఆద్వర్యంలో విశ్వహిందు పరిషత్ సభ్యులు హిందు బంధువులు, భజన కళాకారులు కలిసి ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దుసాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వీరిలో హిందు ప్రముఖులు అన్నం యోగానంద్, జరుగు సాంబశివరావు, కోడూరు మండల విశ్వహిందు పరి షత్ అధ్యక్షులు కోట సత్యనారాయణ, కోడూరు మండల భజరంగదళ్ ప్రముఖ్, కాశీభట్ల సాయి, విశ్వహిందు పరిషత్ ఉపాధ్యక్షులు కాగిత నాగేశ్వ రరావు, సుబ్రహ్మణ్యం (మనీష్), కొండవీటి సత్యనారాయణ, జరుగువానిపాలెం గ్రామ అధ్యక్షులు శింగంశెట్టి రాధాకృష్ణ, మహిళా ప్రముఖ్ మెండు లక్ష్మీనాంచారమ్మ, పెద్ది కృష్ణకుమారి, దుర్గా వాహిణి, ప్రముఖ్ అద్దంకి యువరాణి, పోతబోయిన లంకేశ్వరరావు, మెండు నాగమణి దేవి, సనకా బసవకుమారి, యార్లగడ్డ శ్రీరావమ్మ, అద్దంకి వీరమ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్ధికి స్కూల్ ఫీజు ఆర్ధిక సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నిరుపేద విద్యార్ధికి కాలేజీ ఫీజు ఆర్ధిక సాయం అందించారు. ఎస్.వి.ఎల్ విద్యాసంస్థలో విద్యను అభ్యశిస్తున్న మత్తి యశ్వంత్ అనే విద్యార్ధికి తండ్రి ఇటివల మరణించడంతో కాలేజీ ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్న విషయం జనసైనికుడు గరికిపాటి రామ్‌కు తెలియడంతో 15 వేల రూపాయల ఆర్ధిక సాయాన్ని జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, కొత్తపేట, తిప్పాలెం ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన భానుల చేతుల మీదుగా మంగళవారం ఎస్.వి.ఎల్. విద్యాసంస్థలలో కాలేజీ యాజమాన్యంకు విద్యార్ధి మత్తి యశ్వంత్ సమక్షంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో కమ్మిలి సాయి, అద్దంకి ధన, పద్యాల సాయి, రేపల్లె రోహిత్, బత్తిన పవన్ లు తదితరులు పాల్గొన్నారు.

# బండి విజయ్ పుట్టినరోజు పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ నాయకులు బండి విజయ్ పుట్టినరోజు పురస్కరించుకొని జనసేన పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ. ముందుగా అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో జనసేన పార్టీ యూత్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ 22 డివిజన్లో సంకులనాని శాయన శివలి ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వెనుకబడిన తరగతుల విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అనంతరం హాస్టల్లోని సమస్యలను వార్డెన్ బండి రామకృష్ణ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జన సేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ కంటేనే తల్లి దండ్రులు కాదని సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న ప్రతి ఒక్కరిని మన తల్లి దండ్రులుగా భావించి గౌరవించాలని జనసేన పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పాల్గొ నటం అత్యంత ఆనందాన్ని ఇస్తుందని మీ అందరి ఆశీ స్సులు బండి విజయ్ డానిల్ కు ఉండాలని అన్నారు. ఉన్న తమైన చదువులు చదివే అవకాశం తనకు కలగలేదని ఎనిమిది సంవత్సరాల వయసు నుండి హోటల్లో పనిచేస్తూ కష్ట పడి క్రమశిక్షణతో అంచలంచలుగా వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తూ బందరు ప్రజల ఆశీస్సులతో మీ అందరి గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నానని విద్యార్థులు కూడా కష్టపడి ఉన్నతమైన స్థానానికి ఎదగాలని తన జీవితంలో పడిన కష్టాలు ఎదుర్కొన్న సమస్యలు విజయాలను విద్యార్థులతో పంచుకు న్నారు. అన్నపూర్ణ వృద్ధాశ్రమం ప్రతినిధి కరెడ్ల సుశీల మాట్లాడుతూ కరోనా సమయంలో బండిరామకృష్ణ సేవలు ఎన లేనివని వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం వల్ల వారు పడే మానసిక బాధ వర్ణనాతీతమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డంరాజు, బొమ్మ సానినరేష్ మహమ్మద్ సమీర్, వంపు గడవల చౌదరి,కూనపురెడ్డి ప్రసాద్, పినిశెట్టివేణు, గంపల కృష్ణ, మణి బాబు, కొండ మేస్త్రి, కర్రి మహేష్, పాల సురేశ్, తోట భాస్కర్, యశ్వంత్, పినిశెట్టి కుమారి, తోటరాజేష్, సుదర్శన్, వడ్డీ చిరంజీవి, తిరుమలశెట్టి రాజు, ఉడుములబుజ్జి, కర్ర రామకృష్ణ, బండికరుణాకర్, రామినాయుడు, గున్నంవాసు సోమేశ్, రాంజ్యోతి, నూకల గణేష్, కొల్లపల్లి గణేష్, కొండిశెట్టి హర్ష, సాయి కృష్ణ, కొక్కులక్ష్మణ, మంత్రి పృధ్వి, బావిరెడ్డి మురళి, వాలిశెట్టి నాగేంద్రం, వడ్డీ హరిసాయి, అనిశెట్టి మురళి, మాదాసునాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## సమాజానికి సేవలు చేస్తున్న యువత ఆదర్శనీయం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విభిన్న రంగాల్లో సమాజానికి సేవలు చేస్తున్న యువత ఆదర్శనీయం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గత కొంత కాలంగా దివిసీమ ప్రజలకు సోషల్ మిడియా ద్వారా వాతావరణ సమాచారం అందిస్తున్న చల్లపల్లి కి చెందిన తాపీ మేస్త్రి కస్తూరి లంకేష్‌ను మండలి బుద్ధప్రసాద్ తన కార్యాలయంలో మంగళవారం దుసాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు (కన్నయ్య), ముళ్ళపూడి శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన కమిషనర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** 45వ డివిజన్ సచివాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు. ప్రతి డివిజన్ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తూ అక్కడ సచివాలయ సిబ్బంది పనితీరు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను తెలుసుకుంటానని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు అన్నారు. మంగళవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సచివాలయాన్ని కమిషనర్ బాపిరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి సచివాలయ రికార్డులను, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ 45వ డివిజన్ పరిధిలోని సచివాలయ సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, సిబ్బంది యొక్క పనులు, సమయ వేళలను సచివాల ఎడ్మిన్ అల్లా బక్షును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డివిజన్ లో శానిటేషన్, లైటింగ్, వాటర్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. వాతావరణ మార్పులు సందర్భంగా ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, బయట నీరు నిలవ లేకుండా చూసుకోవాలని సీజనల్ వ్యాధులు రాకుండా సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ బాపిరాజు సూచించారు. సచివాలయం సిబ్బంది పనితీరును మెరుగుపరుచుకుని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, ప్రజలకు సచివాలయ సిబ్బంది అతి చెరువులో ఉండాలని కమిషనర్ బాపిరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ సచివాలయ ఎడ్మిన్, షేక్ అల్లా బక్షు, సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ, ఏ.రామాంజనేయులు, సచివాలయం వీఆర్వో, కొండపల్లి రామానుజరావు, సచివాలయ సిబ్బందితోపాటు, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి.వి.ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ బాలాజీ సేవలు ప్రసంసనీయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్‌గా అత్యుత్తమ పనితీరుతో జిల్లా అధికార యంత్రాంగాన్ని నడిపిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలోను సానుకూల దృక్పథంతో వ్యవహరించడలో ను, ఇటీవల ఎన్నికల నిర్వణ లో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదర్శంగా ఉన్నారని భావిస్తూ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ రాష్ట్ర కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ తమ సంస్థ తరుపున కలెక్టర్ బాలాజీని కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. మంగళవారం ఉదయం మచిలీపట్నంలోని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డి. కె.బాలాజీని ఆయన ఛాంబర్‌లో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్.టి.ఐ రాష్ట్ర కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్, ఐ.ప్రతినిధుల తో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా లో సమర్ధవంతంగా సేవలు అందిస్తున్నారని ఆయనను ప్రశంసిస్తూ శాలువా తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యు.ఎఫ్.ఆర్.టి.ఐ.ప్రతినిధులు మత్తే నాగరాజు, బయ్యవరపు దుర్గా ప్రసాద్ శివపార్వతి పాల్గొన్నారు.




## జనాభా నియంత్రణ భూమికి ఒక వరం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రపంచ జనాభా దినోత్సవం జూలై 11వ తేదీ, 1987న జనాభా ఐదు బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పాలకమండలి ప్రతి సంవత్సరం నిర్వహించడానికి నిర్ణయించడమైనది. దీనిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకమైన నినాదంతో ప్రజలలో జనాభా పెరుగుదలతో ముడిపడి ఉన్న ఆరోగ్యం, ఆర్థికం, పునరుత్పత్తి, పర్యావరణం మొదలైన వాటి పై కలిగే ప్రతికూల అంశాలను చర్చించుటకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి.గీతాబాయి అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవం నకు సంబంధించిన బ్యానర్ను, గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమం లో డాక్టర్ ఏ. వెంకట్రావు డి.టి.సి. ఓ., డాక్టర్ దేవసాగర్ జాయింట్ డైరెక్టర్, ఎన్.ఎల్.ఈ.పి., డాక్టర్ శ్రీలేఖ కంట్రీ కోఆర్డినేటర్ ఫర్ లెప్రసి పాల్గొన్నారు. జిల్లా ఆరోగ్య, విస్తరణ అధికారి బి. శివ శాంబి రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం తల్లి, బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం" అనే నినాదమును ప్రతిపాదించి ప్రజలలో అవగాహన కల్పించుటకు ప్రభుత్వం వారు నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమం 27-6-2024 నుండి 24-7-2024 నెలరోజుల పాటు రెండు పక్షోత్సవాలుగా విభజింపబడి నిర్వహించటం జరుగుతుందన్నారు. మొదటి పక్షోత్సవంలో కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన, రెండవ పక్షోత్సవము లో కుటుంబ నియంత్రణ సేవలను అందించుట జరుగుతుంది. ఈ నెల రోజులపాటు క్షేత్ర స్థాయిలో ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనితోపాటు కుటుంబ నియంత్రణ కార్యక్రమములో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, పాటించిన దంపతులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రమును అందించడం జరుగుతుందన్నారు. ప్రజలకు ఈ సందర్భంగా అధిక జనాభా వలన కలిగే అటవీ నిర్మూలన, నిరుద్యోగం, వలసలు,వనరుల కొరత, పేదరికము,పాండమిక్స్, ఎప్పుడేమిక్స్, వాతావరణ మార్పులు మొదలైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించుట జరుగునని జిల్లా ఆరోగ్య, విస్తరణ అధికారి బి. శివ శాంబి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్యా బోధకుడు బి. రాజేంద్ర కుమార్, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఎల్సిడిసి నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారానికి జాబ్ మేళా



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి పలు సంస్థలు ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని అవనిగడ్డ ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం బుద్ధప్రసాద్ సహకారంతో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, అంజనాస్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చు నవీన్‌లు సంయుక్త ఆద్వర్యంలో జాబ్ మేళా గాంధీక్షేత్రంలో నిర్వహించారు. ఈ జాబ్ మేళాలలో ప్రత్యేకంగా పలువురు యువతను అవనిగడ్డ ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ స్వయంగా పలకరించి వారి చదువు, ఇంటి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. జాబ్ మేళాలలో మండలి కొంత మంది యువతను ప్రత్యేకంగా పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్‌ను కలిసిన వీరస్వామి



**నందిగామ, జూలై 9, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గౌరవ గొట్టిపాటి రవికుమార్‌ని రాఘవపురం, కమ్మవారిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పరిష్కారానికి కలిశారు.నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య సహకారంతో కమ్మవారిపాలెం రైతులతోవెళ్ళి నందిగామ మండల తెలుగుదేశంపార్టీ ప్రసిడెంట్ వీరంకి వీరాస్వామిన్ కలిశారు. ఈ కార్యక్రమంలో గోపు పూర్ణ, చాపల మడుగు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రాటెక్ కర్మాగారంలో గాయపడిన వారికి చెక్కుల పంపిణీ చేసిన ఆర్డీవో ఏ.రవీంద్రరావు








జగ్గయ్యపేట జూలై 9 మేజర్ న్యూస్ : మండలంలో గల బూదవాడ గ్రామంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగా రంలో ప్రమాదంలో గాయపడిన వారికి ఆర్థిక సహాయా న్ని నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ రవీం ద్రరావు మంగళవారం చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారి కుటుంబ సభ్యులకు మంగళవారం నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు పరిహారానికి సంబంధించిన చెక్కులను అందజేశారు. జి.గోపీనాయక్, బాలాజీ, బాణావతు సైదా, పి.అర్జున్ రావు, బానావత స్వామి, వేముల సైదులు, దారావత్ వెంకటేశ్వరరావులకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.25 లక్షలు చొప్పున ఏడుగురి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందించారు.

# ప్రమాదంపై సమగ్రమైన జ్యుడీషియల్ విచారణ జరిపించాలి

**యాజమాన్యంపై వెంటనే కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలి**

**ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి**

**సీపీఎం పార్టీ రాష్ట్ర, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసరావు, డివి కృష్ణ డిమాండ్**




**జగ్గయ్యపేట: జూలై 9 మేజర్ న్యూస్ :** మండలంలోని బూదవాడ గ్రామంలో ఈనెల 7వ తేదీ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగి ఒకరు మృతి చెంది, 15 మందికి గాయాలు పాలవటంతో మంగళవారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ బృందం మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో మృతి చెందిన ఆవుల వెంకటేష్ కుటుంబాన్ని, ప్రమాదంలో తీవ్రంగా గాయాలు పాలైన గుగులోతు గోపి, బాణావత్ స్వామి, గుగులోతు బాలాజీ, బాణావత్ సైదా, పరిటాల అర్జున్ రావు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బృందం ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన తీరుతెన్నులు, కుటుంబాల యొక్క పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫ్యాక్టరీలో ప్రమాదం జరిగిన తీరును పరిశీలించడనికి వెళ్లిన సిపిఎం పార్టీ బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీలో జరిగిన సంఘటనపై వెంటనే జ్యూడిషియల్ విచారణ జరపాలని, ఘటన జరిగి తీవ్ర స్థాయిలో ప్రమాదం వాటిల్లడంతో ఫ్యాక్టరీ యాజమాన్యంపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరగకుండా ఈ ఫ్యాక్టరీలో ఎటువంటి నివారణ చర్యలు లేవని, యాజమాన్యం కార్మికులు, ప్రజల ప్రాణాలను గాలికి వదిలారని దుయ్యబట్టారు. ఘటన జరిగిన రోజు సిపిఎం పార్టీ, సిఐటియు నాయకులు హాస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించడం జరిగిందన్నారు. ఇక్కడ పని చేసేటటువంటి కార్మికులకు అరకొర వేతనాలు ఇస్తూ వారి యొక్క శ్రమను దోచుకటున్నారని, ఇతర రాష్ట్రాల కార్మికులకు దారుణమైన వేతనాలు ఇస్తూ వారి రక్తం, మాంసం పిండి పిప్పి చేస్తున్నారన్నారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో 10 వేల మందికి ఊపిరి పోస్తూన్నామని చెప్తున్నారు కానీ ఆ పదివేల మంది ఉద్యోగుల ఉసురుతీస్తున్నారని, ఘటన జరిగితే యాజమాన్యం పారిపోయిందని దీనికి ఎవరు బాధ్యులని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి అన్నారు. కార్మిక శాఖ పనికిమాలిన శాఖగా తయారైందని, ఈనాడు కార్మిక శాఖ ఫ్యాక్టరీని సందర్శించిన దాఖలా లేవని ఈ ఘటనలో యాజమాన్యంపై కేసు నమోదు చేసి జైలుకు పంపాలని మరొక యాజమాన్యం భద్రతా ప్రమాణాలు పాటించకపోతే జైలుకి వెళ్తామని భయపడే విధంగా శిక్షించాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ అంటేనే ప్రమాదాలకు నిలయమని రెండు సంవత్సరాల క్రితం ఇరువురు కార్మికులు మృతి చెందిన యాజమాన్యం ఆ కేసును నీరుగార్చిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తాము హాస్పిటల్ కు వెళ్ళమని హాస్పటల్లో గాయపడిన కార్మికులు ఎక్కడ ఉన్నారనేది యాజమాన్యం గోప్యంగా ఉంచారని ఇది చాలా దారుణం అన్నారు. జిల్లా కలెక్టర్ ను అడిగి ఏ హాస్పిటలకు గాయపడ్డ కార్మికులు తీసుకువెళ్లారని తెలుసుకొని తాము వెళ్లేమన్నారు. రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి ఘటన జరిగిన తీరును ఫ్యాక్టరీని పరామర్శించడానికి వెళుతుండగా పోలీసులు లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని అడ్డుకోవడం అత్యంత దారుణం అన్నారు. ఫ్యాక్టరీలో పాఠశాల ఉన్న కార్మికుల పిల్లలకు ఉచిత విద్య అందించకుండా అదనంగా ఫీజులు వసూలు చేయటం, హాస్పిటల్ ఉన్నప్పటికీ గ్రామస్తులకు వైద్య సేవలు అందించకపోవడం వంటి చర్యలు దారుణం అన్నారు. ఈ ఘటనపై తాము పోలీస్ కమీషనర్, జిల్లా కలెక్టర్, మానవ హక్కుల సంఘాన్ని కలిసి వినతి పత్రం అందజేసి కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులకు సభ్యులు ఎన్సిహెచ్ శ్రీనివాస్ సిపిఎం పార్టీ జగ్గయ్యపేట నందిగామ మండల కార్యదర్శి సోమోజు నాగమణి కటారపు గోపాల్ సిపిఎం పార్టీ నాయకులు కాకనబోయిన లింగారావు, కోటా కృష్ణ, కోట రవికుమార్, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్ మియా, ఎస్ రామనాథం, దంతాల రాజేశ్వరి, భూషమ్మ, వివి రాంప్రసాద్, రావెళ్ల శేషు, గోపి నాయక్, బాలు కృష్ణ దాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రాటెక్ ఘటనలో బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రమాదంలో యాభై శాతం కాలిపోయిన కుటుంబాల వారికి కూడా**

**కోటి రూపాయలు నష్ట పరిహారం అందించాలి : దోనెపూడి శంకర్**




**జగ్గయ్యపేట జూలై 9 మేజర్ న్యూస్:** మండలంలో,బూదవాడ గ్రామం అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారంలో ప్రమాదం ఘటనలో క్షతగాత్రుల కుటుంబాలను సిపిఐ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ బృందం ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలి 16 మంది కార్మికులకు ప్రమాదం జరిగింది.ఈ సంఘటనలో ఆవుల వెంకటేష్ మృతి చెందారని,ఆరుగురు యాభై శాతం పైబడి శరీరం కాలి ప్రమాదపుట్టంచులలో చికిత్స తీసుకుంటున్నారని ఆయన అన్నారు.ఇప్పటికే అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారంలో మృతి ని కుటుంబానికి యాభై లక్షల రూపాయలు, యాభై శాతం పైబడి కాలిపోయిన వారికి పాతిక లక్షల రూపాయలు, మిగిలిన క్షతగాత్రులకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం అందించడానికి సిద్ధపడిందని ఆయన అన్నారు.కాని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మరణించిన కుటుంబానికి గాని,యాభై శాతం కాలిపోయిన వారికి గాని,కండ్లు పోయిన వారికి గాని, ప్రమాదంలోని క్షతగాత్రులకు ఏ ఒక్క రూపాయి నష్టపరిహారం ప్రకటించకపోవడం బాధాకరం అని ఆయన అన్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం భారీ పరిశ్రమల కర్మాగారాలలో పర్యవేక్షణ లోపభూయిష్టంగా ఉందని,అధికారులు మాముల మత్తులో జోగుటుండటమే ఈ ప్రమాదానికి కారణమని ఆయన విమర్శించారు.అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులకు యాజమాన్యం సేఫ్టీ ని అందించక పోవడంతోనే ఈ ప్రమాద ఘటనకి కారణమని ఆయన అన్నారు.దీనికి సంబంధిత కర్మాగారాలు, పొల్యూషన్ కంట్రోల్ శాఖల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరారు.ఇప్పటికే ప్రత్యేక శ్రద్ధ తో జిల్లా కలెక్టర్ ఉన్నప్పటికి,ఘటన జరిగి మూడు రోజులు దాటుతున్న సంబంధిత శాఖా అధికారులు మాత్రం అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం సంఘటనని విచారించి వాస్తవాలను అధికారికంగా చెప్పాల్సింది పోయి,ఆ విషయాని గాలికి వదిలేసి, ఇతర వాటి పై విచారించడమంటే సమస్యను అధికారులు ఏవిధంగా పక్కదారి పట్టిస్తున్నారో అర్థం అవుతుంది.ఇప్పటికైన అధికారులు మొద్దు నిద్ర వీడి అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారంలో జరిగిన ప్రమాదపు వాస్తవాలను అధికారికంగా బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మరణించిన ఆవుల వెంకటేష్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా యాభై లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని, యాభై శాతం పైబడి కాలిపోయిన,ప్రమాదంలో కళ్ళు,అంగవైకల్యానికి గురైన బాధితులకు అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారం యాభై లక్షలు,రాష్ట్ర ప్రభుత్వం యాభై లక్షల రూపాయలు, మిగిలిన భాదితులకు యాజమాన్యం పాతిక లక్షలు, ప్రభుత్వం పాతిక లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియాని ఇవ్వాలని,వారి కుటుంబంలో రెగ్యులర్ పోస్టులను కర్మాగారం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ బాయిలర్ లీకు అవుతున్న విషయాన్ని కార్మికులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళామని, భద్రత చర్యలను విస్మరించారని,అందువల్లే ప్రమాదం జరిగిందని వారు విమర్శించారు.దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని వారు అన్నారు. ఈ ప్రమాద ఘటనకి పూర్తి స్థాయిలో క్షతగాత్రుల కుటుంబాల వారికి ప్రభుత్వం,యాజమాన్యం న్యాయం చేసేంత వరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య,ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంక గోవిందరాజులు,ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకశ్వర్లు,సిపిఐ నాయకులు మెటికల శ్రీనివాసరావు,కరిసె మధు,ఏఐటియూసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థ, సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం



## పురోగతి కోసం ప్రభుత్వం త్వరలో అత్యున్నత కమిటీ ఏర్పాటు

### ఎం.డీ.జాని పాషా రాష్ట్ర అధ్యక్షుడు

**ఇబ్రహీంపట్నం, జూలై 9, మేజర్ న్యూస్ :** సచివాలయాల శాఖ రాష్ట్ర సంచాలకులు శివప్రసాద్ తో సమావేశమై సమస్యల పై చర్చించి వినతిపత్రం అందించిన గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ. సచివాలయ ఉద్యోగులకు వివిధ శాఖల్లో పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగులను మాతృ శాఖలకు అప్పగించాలని తూ సచివాలయాల శాఖ డైరెక్ట్ కు వినతి ఎం.డి.జాని పాషా రాష్ట్ర అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం విద్యావంతులైన యువ ఉద్యోగుల సేవలను మరింత సమర్ధవంతంగా వినియోగించుకోవడానికి, సచివాలయ ఉద్యోగులకు ఉన్నత స్థాయిలో వివిధ అవకాశాలు కల్పించడం ద్వారా సాధ్యం అవుతుందని, అందుకోసం ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకోబోతున్న, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు మాతృ శాఖలకు అప్పగించి మాతృ శాఖలో ఉన్న వివిధ ఖాళీల్లో పదోన్నతులు కల్పించాలని, అలాగే ఒన్ టైం ఆప్షన్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలలో పదోన్నతులతో కూడిన అవకాశాలు కల్పించాలని కోరుతూ రాష్ట్ర సచివాలయాల శాఖ డైరెక్ట్ తో జరిగిన సమావేశంలో చర్చించి వారి ద్రుష్టికి తీసుకొని వెళ్ళడం జరిగింది. అలాగే సచివాలయ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలైన విధుల్లో చేరిన నాటి నుండి నోష్నల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, సీనియర్ అసిసిస్టెంట్ పెస్కేల్ కు తగ్గకుండా పదోన్నతులు కల్పించాలని, ఆలస్యంగా ప్రొబేషన్ డిక్లేర్ చేసిన కాలానికి అరియర్స్ చెల్లించాలని అందరికీ పదోన్నతులు కల్పించాలని, మెరుగైన పరిపాలన అందించడం కోసం ఐదు సంవత్సరాలు గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేసిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ క్రింది స్థాయిలో సచివాలయాలలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపట్టడం ద్వారా ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు రావడంతోపాటు పరిపాలన మెరుగైన స్థాయిలో ఉంటుందని ఆవైపుగా అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. జాబ్ చార్ట్ కు సంభందంలేని విధుల నుండి సచివాలయ ఉద్యోగులకు విముక్తి కల్పించాలని, వివిధ కారణాల రిత్యా ఇంకా ప్రొబేషన్ డిక్లేర్ చేయని వారి ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని, సచివాలయాల మైంటెనెన్సు కోసం నెలవారీ నిధులు కేటాయించాలని, సర్వీస్ రిజిస్టర్లలో ఎప్పటికప్పుడూ ఉద్యోగుల సెలవులు, ఇంక్రిమెంట్లు, తదితర అంశాలు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలుగా మారిన గ్రామాల పరిధిలోని గ్రామసచివాలయ ఉద్యోగులను వార్డు సచివాలయ ఉద్యోగులుగా మార్పు చేయాలని మున్సిపాలిటీలలో కలిసిన వారికి మునిసిపల్ కమీషనర్ ద్వారా జీతాలు చెల్లించాలని, అదేవిధంగా మున్సిపాలిటీ నుండి గ్రామ పంచాయతీలుగా మారిన సచివాలయ ఉద్యోగులకు మండల పరిధిలోని డి.డి.ఒ సెక్రటరీ ద్వారా జీతాలు చెల్లించాలని కోరడం జరిగింది. ఉద్యోగులపై అనవసరమైన పదజాలం ఉపయోగించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,అన్నీ విభాగాల సచివాలయ ఉద్యోగులకు సంభందించిన అన్నీ సమస్యల పరిష్కారం గురించి చర్చించి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యస్.కె.మహబూబ్ సుభాని,రాష్ట్ర సమన్వయ కర్త ఎం.శశిధర్,రాష్ట్ర సమాచార కార్యదర్శి యన్.రాజేష్ బాబు, ఎన్.టి.ఆర్ జిల్లా సహఅధ్యక్షులు యు.స్టాలిన్ చక్రవర్తి, కె.రాజ్ కిరణ్, జి.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిందే చేసే ప్రభుత్వం మనది...




## అభివృద్ధికి మొదటి అడుగు

## ఉచిత ఇసుక విధానం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట జూలై 9 మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పాత ఇసుక విధానం రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సామాన్యుడికి ఎంతో లబ్ది కలుగుతుందని,ఉచిత ఇసుక అందుబాటులోకి రావడంతో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికులు, అనుబంధ రంగాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యనించారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో ఉచిత ఇసుక పథకం కింద బుక్ చేసుకున్న లబ్ధిదారుల ట్రాక్టర్ల ర్యాలీని స్థానిక నాయకులుతో, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్య తరగతి వర్గాల ప్రజలకి ఊతమించేలా ప్రవేశపెట్టిన పథకం ఉచిత ఇసుక విధానం,గత వైసిపి ప్రభుత్వంలో దాచుకోవడం, దోచుకోవడం ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక రోడ్డునపడి వలసలు వెళ్లారని,వైసిపి పాలనలో ప్రజలు బాగోగులు మరిచిపోయారని,నేడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వంతో కలిసి ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. భవన కార్మికులకు 365 రోజులు పనులు కల్పించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని,కార్మికుల కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఇసుక దందాలతో సామాన్యులకు ఇసుక దొరకని పరిస్థితి ఉండేది కాదని,ప్రజలకు నేడు ఉచిత ఇసుక దొరికిందన్నారు.ఇసుక లోడింగ్ కోసం,రవాణా చార్జీలు పెట్టుకుంటే చాలు అంటూ ప్రభుత్వం ప్రకటించడం హర్షంచదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ డి ఎం కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## స్పందన సర్వీస్ విని ఇక్కడికి వచ్చాము

### స్పందన బాలుడు తల్లిదండ్రులు దీలిప్ కుమార్, పద్మావతి

**గన్నవరం, జూలై 9, మేజర్ న్యూస్ :** స్పందన మానసిక వికాస కేంద్రం చేస్తున్న సర్వీస్ విని మా అబ్బాయి సాయి హర్ష కోసం జంగారెడ్డిగూడెం నుండి గన్నవరం వచ్చామని, కొంచిమల్ల దీలిప్ కుమార్ పద్మావతి తెలిపారు. గన్నవరం మండలం దావాజిగూడెం లో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో మంగళవారం సాయి హర్ష జన్మదినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ మా స్పందన లో చదువుతున్న పిల్లలు మా పిల్లలుగా భావించి అన్ని సౌకర్యాలతో ఉచితంగా సేవలను అందిస్తున్నామని ఆమె తెలిపారు. ప్రభుత్వం కానీ కార్పొరేట్ సంస్థలు ముందుకు వస్తే మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని రజిత వెంకట్ తెలిపారు. సాయి హర్ష తండ్రి దీలీప్ కుమార్ మాట్లాడుతూ మా అబ్బాయి కోసం జంగారెడ్డిగూడెం నుండి గన్నవరం రావడం జరిగిందని, స్పందన లో ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మాలాంటి వారికి నిజంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఒక వరమని ఆయన అన్నారు. స్పందనలో ఎంతో ఓర్పుతో మా అబ్బాయి లాంటి దివ్యాంగ బాలలకు నిరంతరం సేవలు అందించడం మా జీవితంలో మర్చిపోలేమని ఇలాంటి సంస్థ ను ప్రోత్సహించడం సామాజిక బాధ్యతని, స్పందన బాలల సంక్షేమానికి ఎంతో పెద్ద బారం మోస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కి సాయి హర్ష తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెంట్ వాటర్ ప్యూరిఫైయర్ అందజేత



**కంచికచర్ల జూలై 9 మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో దాతలు కాలవ నాగేశ్వరరావు, ఆయన సతీమణి దివంగత కాలవ రమాదేవి పేరున కెంట్ వాటర్ ప్యూరిఫైయర్ను అందించడం జరిగిందని కంచికచర్ల మండల విద్యాశాఖ అధికారి బి. బాలాజీ తెలిపారు. దివంగత కాలవ రమాదేవి జయంతి వేడుకల సందర్భంగా కంచికచర్ల ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో 40,000 రూపాయల విలువైన కెంట్ వాటర్ ప్యూరిఫైయర్ ను కాలువ నాగేశ్వరరావు ఎంఈఓ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులకు మంచినీరు అందించేందుకు దాతలు నాగేశ్వరరావు ముందుకు రావడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా రమాదేవి బర్త్డే కేక్ కట్ చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. విద్యార్థులకు పెన్నులు, గిఫ్ట్ బాక్స్ లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు, రామిశెట్టి సుబ్బారావు, కాలవ వాసుదేవరావు, కాలవ జనార్దన్ రావు, కాలవ పెద్ద బాబు, నంబూరు పెద్దబాబు, పూరమా పరమేశ్వర రావు, పెద్దినీడి కోటేశ్వరరావు, పంచుమర్తి వీరబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని పీ లక్ష్మి, ఉపాధ్యాయులు మలినేడి లక్ష్మయ్య, బిక్షమయ్య, అహ్మద్, వెంకట్రావు, కనకారావు, కేజీయారాణి, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రతో సతీష్ కుటుంబ సభ్యులు



**నందిగామ, జూలై 9, మేజర్ న్యూస్:** మంత్రి కొల్లు రవీంద్ర ను తెలుగు యువత నాయకులు చావా సతీష్ కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రవీంద్రకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి సతీష్ శుభాకాంక్షలు తెలియజేశాడు.

